




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :09 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 11 - సెప్టెంబర్- 2025


## చరిత్రలో ఇదే తొలిసారి.. వాళ్లను చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నది




- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.
- దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు తెలంగాణ రైతాంగానికి పెనుశాపంగా మారింది.

హైదరాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

## నేపాల్ లో చిక్కుకున్నవారి కోసం

# తెలంగాణ ప్రభుత్వం హెల్ప్ లైన్

- అక్కడ చిక్కుకున్న తెలంగాణ పౌరుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది.
- తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది.




తెలంగాణ : నేపాల్ లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వేళ తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. అక్కడ చిక్కుకున్న తెలంగాణ పౌరుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. ఎవరైనా నేపాల్ లో చిక్కుకుపోతే ఇక్కడికి సంప్రదించడం ద్వారా సహాయం అందించనున్నారు. అయితే ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు నేపాల్‌లో తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల మిగతా..2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం

# సర్వే చేయిస్తున్నాం..

- కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నామని, కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు
- అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో ఉపఎన్నిక ఉంటుందన్న కేటీఆర్
- మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయన్న కేటీఆర్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో సర్వే చేయిస్తున్నామని, ఈ నియోజకవర్గంలో పరిస్థితి బాగుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నామని, అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో ఉప ఎన్నిక ఉంటుందని చెప్పారు. మిగతా..2లో

# రాష్ట్రాల పరిధిలో మద్యంపై పన్ను

### తయారీపై ఎక్సైజ్ సుంకం, అమ్మకాలపై వ్యాట్ విధింపు

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరు



రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరుగా ఉన్న మద్యం అమ్మకాలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలనే చర్చ చాలాకాలంగా జరుగుతోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు చేపట్టి శ్లాబులను కుదించిన విషయం తెలిసిందే. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి మధ్యతరగతి జీవులకు ఊరట లభిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే మద్యంను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్న డిమాండ్ పై మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమేనని స్పష్టం చేశారు. మద్యాన్ని జీఎస్టీ పరిధిలోకి చేర్చాలా వద్దా అనే విషయంపై మిగతా..2లో

## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

### కోస్తాంధ్ర వ్యాప్తంగా చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడేటువంటి ఆవకాశం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

### రాబోయే మూడురోజుల పాటు ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు పడనున్నట్లు హెచ్చరించారు.



విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళఖాతం, ఉత్తరకోస్తా, దక్షిణకోస్తాపైన ఉపరితల ఆవర్తనం కోనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావం వలన రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాజిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని హెచ్చరించారు. దక్షిణ కోస్తాలో గుంటూరు, బాపట్ల, కృష్ణ, పల్నాడులో మిగతా..2లో

## 15 నెలల్లోనే చెప్పింది చేశాం..

# చేసి చూపిస్తున్నాం




- అనంతపురంలో ‘సూపర్ సిక్స్ సూపర్ హిట్’ పేరుతో భారీ బహిరంగ సభ
- అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే హామీలు నెరవేర్చామన్న కూటమి నేతలు
- పెన్షన్‌ను రూ.4 వేలకు, వికలాంగులకు రూ.15 వేలకు పెంచిన వైనం వెల్లడి
- ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తూ నిర్ణయం
- రాష్ట్రంలో రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ప్రకటన
- గత వైసీపీ ప్రభుత్వంపై నేతల తీవ్ర విమర్శలు

## అనంతపురం సభ...

# జగన్ పై చంద్రబాబు సెటైర్లు...

## కూటమి ఐక్యంగా ఉంటుందన్న పవన్

- అనంతపురంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ
- 15 నెలల్లోనే హామీలు నెరవేర్చామన్న చంద్రబాబు
- మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు అంటూ జగన్ పై సెటైర్లు
- ప్రజా శ్రేయస్సు కోసం ఐక్యంగా పని చేస్తామన్న పవన్
- రాయలసీమ రతనాలసీమగా మారతోందన్న పరిటాల సునీత




అమరావతి : తాను నిర్వహించింది రాజకీయ సభ కాదని, 15 నెల పాలనలో

## నేపాల్‌లో చిక్కుకున్నవారిని

## సురక్షితంగా తీసుకొస్తాం



- నేపాల్‌లోని తెలుగు వారి కోసం ఏపీ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు
- వారి రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి : నేపాల్?లో చిక్కుకున్న వారిని తిరిగి స్వస్థలానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈరోజు అనంతపురంలో సూపర్? సిక్స్?-సూపర్? హిట్? కార్యక్రమానికి వెళ్లాల్సిన లోకేశ్?, ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని నేపాల్?లో చిక్కుకున్న వారిని తీసుకువచ్చేందుకు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

## చిచ్చు పెట్టడం కాదు..

# ఢిల్లీ వెళ్లి నిధులు తేండి

- మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని అంటూ డీకే శివకుమార్ ఆగ్రహం
- ఢిల్లీ వెళ్లి మేకెదాటు, మహదాయి అనుమతులు తేండంటూ సవాల్
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆరోపణ
- డీకే వ్యాఖ్యలకు ప్రతిపక్ష నేత అశోక ఘాటు కౌంటర్
- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమన్న అశోక



కర్ణాటకలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ప్రజలను విడదీసి, మత విద్వేషాలతో చిచ్చు పెట్టడమే బీజేపీ నేతల పని అని, వారికి రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా విమర్శించారు. దమ్ముంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల అనుమతులు తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు. శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక అంతే ఘాటుగా బదులిచ్చారు. మీడియాతో మాట్లాడిన శివకుమార్, మిగతా..2లో

## ‘రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం మోదీ, షాకు లేదు’




### వాటిని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ

### ప్రధాని మోదీ, అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే-

ఢిల్లి : రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్‌లోని జునాగఢ్‌లో విలేకరులతో మాట్లాడిన ఖర్గే, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి వారి వల్లే దేశం ఐక్యంగా ఉందన్నారు. నేడు మరో ఇద్దరు వ్యక్తులు మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు. “ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం

## ఫ్రాన్స్‌లో మిన్నంటిన ఉద్యమం

# కొత్త ప్రధానికి వ్యతిరేకంగా ఆందోళనలు

- 80వేల మంది పోలీసుల మోహరింపు
- ఇప్పటివరకు 200మందిని పైగా అరెస్ట్
- 80వేల మందికి పైగా పోలీసులను మోహరింపు




2025 : ఫ్రాన్స్‌లో కొత్త ప్రధానమంత్రికి వ్యతిరేకంగా బ్లాక్ ఎవ్రీతింగ్ ఉద్యమం మిన్నంటింది. వేలాదిమంది నిరసనకారులు పారిస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన రహదారులను దిగ్బంధించారు. టైర్లను అడ్డుపెట్టి నిప్పటించారు. రెన్నెస్‌లో బస్సును దగ్ధం చేయడంతో ఓ విద్యుత్ సరఫరా లైన్ దెబ్బతిని రైళ్లన్నీ నిలిచిపోయాయి. పరిస్థితి చేయి దాటడంతో ఫ్రెంచ్ ప్రభుత్వం 80 వేల మందికి పైగా పోలీసులను మోహరించి ఆందోళనలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. నిరసనకారులపైకి భద్రతాబలగాలు భాష్పవాయుగోళాలు, జలఫిరంగులను ప్రయోగించి చెదరగొట్టారు. ఇప్పటివరకు 200మందిని పైగా అరెస్ట్ చేశారు. ఆందోళనకారులు పోలీసుల బారికేడ్లను చీల్చుకుని ముందుకుసాగారు. పలు చోట్ల వారిపై రాళ్లదాడి చేశారు. పశ్చిమ నగరమైన రెన్నెస్‌లో ఒక బస్సుకు నిప్పు పెట్టారని, నైరుతిలో ఒక లైన్‌లో విద్యుత్ లైన్ దెబ్బతినడం వల్ల రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయని అంతర్గత మంత్రి బ్రూనో రిటైల్లో తెలిపారు. నిరసనకారులు తిరుగుబాటు వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సోమవారం అవిశ్వాస తీర్మానం నెగ్గి ప్రధానమంత్రి ఫ్రాంకోయిస్ బేరౌ దిగిపోవాల్సి వచ్చింది. దీంతో సెబాస్టియన్ లెకోర్నును కొత్త ప్రధానిగా అధ్యక్షుడు మేక్రాన్ నియమించారు. దీంతో ఫ్రాన్స్ ప్రజలు ఎన్‌క్రిప్ట్ చేసిన చాట్‌ల ద్వారా ఉద్యమ ప్రచారం చేసి బ్లాక్ ఎవ్రీతింగ్ ఉద్యమం బాటపట్టారు. వాస్తవానికి ఈ బ్లాక్ ఎవ్రీతింగ్ ఉద్యమ వేసవిలోనే సోషల్? మీడియా వేదికగా ప్రారంభమైంది. ఇందులో నిరసనలు, సమ్మెలు, దిగ్బంధనాలు చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇంధన ధరల పెంపును నిరసిస్తూ పసుపు చొక్కాలు ధరించిన కార్మికులు

మొదటి పేజి తరువాయి

## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన..

# పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అటు రాయలసీమలో కూడ అక్కడికక్కడ వర్షాలు పడేటువంటి అవకాశం ఉందని స్పష్టం చేశారు.

### హెచ్చరికలు జారీ..

కోస్తాంధ్ర వ్యాప్తంగా చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే మూడురోజుల పాటు ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు పడనున్నట్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. దూర ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని చెప్పుకొచ్చారు. అలాగే సముద్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయన్నారు. మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లకుండా ఉండాలని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించారు.

### రాబోయే 24 గంటల్లో..

కాగా, రాబోయే 24 గంటల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఎల్లో అలర్ట్ పరిధిలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఎల్లో అలెర్ట్ ప్రకటించిన జిల్లాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించింది.

# 15 నెలల్లోనే చెప్పింది చేశాం.. చేసి చూపిస్తున్నాం

అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల వ్యవధిలోనే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి చూపించామని కూటమి ప్రభుత్వ నేతలు స్పష్టం చేశారు. అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' బహిరంగ సభలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. చెప్పిన హామీలతో పాటు చెప్పని సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.

### పెన్షన్ పెంచాం: గోరంట్ల మోహన్ సాయి

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచిందని, వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000 నుంచి రూ.15,000కు పెంచిందని బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల మోహన్ సాయి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారంతో అమరావతితో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు.

### ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా: కదిరి ఎమ్మెల్యే

ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించడం చరిత్రాత్మకమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 3,000కు పైగా చికిత్సలను 2493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తారని, పాత్రికేయులకు కూడా వర్తింపజేశారని తెలిపారు.

### ఏపీకి నలుగురు నాలుగు స్తంభాలు: జేసీ అస్మిత్ రెడ్డి

రాయదుర్గం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ రాష్ట్రానికి నాలుగు స్తంభాల్లా నిలబడ్డారని అభివర్ణించారు. వారి వల్లే రాష్ట్ర భవిష్యత్తు సురక్షితంగా ఉందని అన్నారు. 15 నెలల్లోనే రాష్ట్రానికి రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, 11 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను, 6100 పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, 'తల్లికి వందనం', 'దీపం-2', 'ఆడబిడ్డ నిధి' వంటి పథకాలతో వారికి ఆర్థిక భరోసా కల్పిస్తోందని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. అనంతపురం జిల్లా అభివృద్ధికి గండికోట రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కార్గో ఎయిర్‌పోర్ట్ వంటి వాటికి నిధులు కేటాయించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## ఫ్రాన్స్‌లో మిన్నంటిన ఉద్యమం-

# కొత్త ప్రధానికి వ్యతిరేకంగా ఆందోళనలు

ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద కూర్చుని ఆందోళన చేపట్టారు. మెక్రాన్ నాయకత్వంపై ఆగ్రహం, రాజకీయ, సామాజిక అన్యాయానికి గురైన వర్గాల్లో ఈ ఉద్యమం వేగంగా వ్యాప్తి చెందింది. అయితే, ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నది ఎవరనే విషయం మాత్రం ఇప్పటికీ స్పష్టంగా తెలియదు అంతకుముందు ఫ్రాన్స్‌లో ప్రధానమంత్రి ఫ్రాన్సువా బేరూ నాయకత్వంలోని మైనారిటీ ప్రభుత్వం సోమవారం ఓడిపోయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో జరిగిన ఓటింగులో ప్రభుత్వానికి అనుకూలంగా 194 మంది సభ్యులు, ప్రతికూలంగా 364 మంది ఓటు వేశారు. ఫలితంగా ప్రధాని బేరూ, అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్‌కు రాజీనామా సమర్పించక తప్పని పరిస్థితి నెలకొంది. 74 సంవత్సరాల బేరూ గతేడాది డిసెంబరులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, బేరూ ఓడిపోతారని అందరూ భావించినా ఇంత ఘోర పరాజయానికి గురవుతారని ఎవరూ అనుకోలేదు! సొంత పార్టీలోనే కొందరు ఆయనకు ఓటేయలేదని తెలుస్తోంది. బేరూ పరాజయం ఫ్రాన్స్ రుణ సంక్షోభాన్ని పరిష్కరించబోదని అధికార పార్టీ సభ్యుడొకరు అభిప్రాయపడ్డారు. కాగా, ఇప్పటికే బడ్జెట్ సమస్యలు, ఉక్రెయిన్ యుద్ధం, గాజా పరిస్థితి, అమెరికా అధ్యక్షుని విధానాల్లో గందరగోళం కారణంగా ఫ్రాన్స్ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో తాజాగా స్వదేశంలోనూ ఆందోళనలు ప్రారంభమయ్యాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి ఫ్రాన్స్‌లో అనిశ్చితి రాజ్యమేలనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# చిచ్చు పెట్టడం కాదు.. ఢిల్లీ వెళ్లి నిధులు తేండి

బీజేపీ నేతల తీరుపై మండిపడ్డారు. "బీజేపీ నేతలు రాజకీయాలు చేయడం తప్ప ఇంకేం చేస్తారు? మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం వారికి అలవాటుగా మారింది. వారికి నిజంగా రాష్ట్రంపై ప్రేమ ఉంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటా, ఉపాధి హామీ నిధులు తీసుకురావాలి. మేకెదాటు, మహదాయి సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలి" అని సవాల్ విసిరారు. మద్దూరులో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన రాళ్ల దాడి ఘటన గురించి విలేకరులు ప్రశ్నించగా, తాను రాష్ట్రం బయట ఉన్నందున పూర్తి వివరాలు తెలియవని, సమాచారం లేకుండా స్పందించనని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ సైల్ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం కాంగ్రెస్ నేతలను ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని ఆరోపించారు. 2010 నుంచి విచారణలో ఉన్న కేసులో ఇప్పుడు అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం సర్వే చేయిస్తున్నాం..

మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ. 5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లడం లేదని, కానీ పేదల బస్తీలకు వెళ్లి కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలని కేటీఆర్ అన్నారు. ఓటరు జాబితాలో పేరు లేకుంటే చేర్చాలని సూచించారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయా అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సత్తా చాటాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి లేరని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. మాగంటి సునీత మాట్లాడుతూ, గోపీనాథ్‌లాగే తనకూ కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆయన అన్నారు.

## నేపాల్ లో చిక్కుకున్నవారి కోసం

# తెలంగాణ ప్రభుత్వం హెల్ప్ లైన్

మంత్రిత్వ శాఖ, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.

ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.. ఈ 9 తొమ్మిది యూనియన్స్ కు గుర్తింపు

నేపాల్‌లో ఎవరైనా తెలంగాణ చిక్కుకుంటే వారి కుటుంబ సభ్యులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులను ఈ కింది నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. వందన: రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ లైజన్ హెడ్ +91 9871999044, జి.రక్షిత్ నాయక్: లైజన్ ఆఫీసర్. +91 9643723157, సిహెచ్. చక్రవర్తి: పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ +91 9949351270 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. తప్పుడు ప్రచారాన్ని పట్టించుకోవద్దని సూచించింది. తెలంగాణ పౌరులకు నేపాల్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది.

# నేపాల్‌లో చిక్కుకున్నవారిని సురక్షితంగా తీసుకొస్తాం

మొదటి పేజి తరువాయి

సచివాలయం నుంచి నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారితో వీడియోకాల్?లో మంత్రి లోకేశ్? మాట్లాడారు. సుమారుగా 261 మంది: ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎస్ విజయానంద్‌తో మంత్రి లోకేశ్ సమీక్షించారు. ఇప్పటివరకు 261 మంది తెలుగువారు నేపాల్‌లో చిక్కుకున్నట్లు గుర్తించారు. నేపాల్‌లో చిక్కుకున్న బాధితులను రప్పించేలా చూడాలని సీఎస్‌ను లోకేశ్? కోరారు. కాఠ్‌మాండూ నుంచి విశాఖకు విమానం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులను స్వస్థలాలకు చేర్చేందుకు జిల్లాల వారీగా వివరాలు అధికారులు సేకరించారు. నేపాల్ ఎంబసీ, విదేశాంగశాఖ అధికారులతో నిరంతరం చర్చలు జరిపారు.

నేపాల్‌లో చిక్కుకున్నవారిని సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్

కాఠ్‌మాండూలో మంగళగిరి వాసులు: ఏపీభవన్ అధికారులతో సీఎం కార్యాలయ అధికారి కార్తికేయ మిశ్రా సంప్రదిస్తున్నారు. పవన్ ఆదేశాలతో నేపాల్ బాధితులతో శ్రీనివాసరావు, రామకృష్ణ సమన్వయం చేశారు. కాఠ్‌మాండూలో 8 మంది మంగళగిరి వాసులు చిక్కుకున్నారు. నేపాల్‌లోని పశుపతి ఫ్రంట్ హోటల్‌లో మంగళగిరి వాసులు తలదాచుకున్నారు. మంగళగిరికి చెందిన హేమసుందర్, నాగలక్ష్మితో వీడియోకాల్ మాట్లాడారు. నిన్న తమ బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు తెలిపారు. హోటల్‌లో మరో 40 మంది తెలుగువారు తలదాచుకున్నట్లు బాధితులు వెల్లడించారు. కాఠ్‌మాండూలోని హోటల్‌లో విశాఖకు చెందిన 81 మంది తెలుగు ప్రజలు తలదాచుకున్నారు. విశాఖకు చెందిన



రోజారాణితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏపీ ప్రజలను క్షేమంగా తీసుకొచ్చే బాధ్యత మాదని భరోసా ఇచ్చారు. విదేశాంగశాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ప్రతి రెండు గంటలకోసారి సంప్రదిస్తామని తెలిపారు. కాఠ్‌మాండూ నుంచి విశాఖకు విమానం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాఠ్‌మాండూ విమానాశ్రయానికి కిలోమీటరు దూరంలోని హోటల్‌లో ఉన్నట్లు వెల్లడించారు. వైద్య, మౌలిక సౌకర్యాల సంస్థ ఛైర్మన్ టచ్‌లో ఉంటారని తెలిపారు.ఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, అధికారులతో లోకేశ్ సమీక్షించారు. ఈ సమీక్షలో కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మి పాల్గొన్నారు. 261 మంది తెలుగువారు నేపాల్‌లో చిక్కుకున్నట్లు అధికారులు వివరించారు. ఏపీ వాసులు రాష్ట్రానికి చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. నిరంతరం విదేశాంగశాఖ అధికారులతో ఏపీ అధికారులు సంప్రదిస్తున్నారు. ఏపీ భవన్?లో ప్రత్యేక సెల్ ఏర్పాటు : నేపాల్ పర్యటనకు వెళ్లి ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల కారణంగా చిక్కుకుపోయిన తెలుగు ప్రజలకు తక్షణ సాయం అందించడానికి ఏపీ ప్రభుత్వం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక హెల్ప్?లైన్? ఏర్పాటు చేసింది. నేపాల్?లో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న తెలుగు వారు +91 98183 95787 నంబర్‌లో నోడల్ అధికారి సురేష్‌ను సంప్రదించవచ్చునని ఓ ప్రకటనలో పేర్కొంది. సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడి తాజా పరిస్థితులపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రితో నిరంతరం సంప్రదిస్తున్నట్లు తెలియజేసింది. అక్కడ తెలుగువారు చిక్కుకుపోయినట్లు తెలిసిన వెంటనే రెసిడెంట్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ నేపాల్‌లోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవతో మాట్లాడారు. వెంటనే ఎంబసీ ద్వారా సాయం అందించాలని విన్నవించినట్లు పేర్కొంది. ప్రస్తుతం కాఠ్‌మండూలోని బఫాల్ ప్రాంతంలో 30 మంది తెలుగువారు ఎంబసీ ద్వారా సాయం పొందుతున్నట్లు వెల్లడించింది. నేపాల్?లో ఉన్న భారతీయుల కొరకు భారత రాయబార కార్యాలయం ఖాట్మండు , రాష్ట్ర ప్రభుత్వాల హెల్ప్ లైన్ నెంబర్లను ఏర్పాటుచేసింది. నేపాల్ లో ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నేపాల్ లో ఉన్న భారతీయుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం ఖాట్మండు ఈ నెంబర్లకు సాధారణ కాల్స్ తో పాటు వాట్సాప్ లో కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు నేపాల్ లో చిక్కుకుపోయి ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ఢిల్లీలోని ఏపీ భవన్ 9818395787, 24/7 హెల్ప్ లైన్ నంబర్లు 0863 2340678, వాట్సాప్ నెంబరం 8500027678 సంప్రదించవచ్చునని అధికారులు తెలిపారు. ఇమెయిల్: లో సంప్రదించగలరని తెలిపారు.

# అనంతపురం సభ... జగన్ పై చంద్రబాబు సెటైర్లు...

మొదటి పేజి తరువాయి




ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాలను మార్చే ప్రభుత్వమని, సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదని, అదొక బాధ్యత అని అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, పెట్టుబడులను తరిమేసిందని చంద్రబాబు విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక, పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామని తెలిపారు. "నాడు పెన్షన్ల పెంపు అసాధ్యమన్నారు, తల్లికి వందనం పథకాన్ని ట్రోల్ చేశారు, ఉచిత బస్సు ప్రయాణం అసాధ్యమని హేళన చేశారు. కానీ, కూటమి ప్రభుత్వం వాటన్నింటినీ సుసాధ్యం చేసి చూపించింది" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రభుత్వం, అందరి జీవితాలు మార్చే ప్రభుత్వం అని ముఖ్యమంత్రి అన్నారు. "ప్రధాని మోదీ దసరాకు కానుక ఇస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. ధరలను తగ్గిస్తున్నారు. పన్నులను తగ్గించడం వంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీని అభినందించాలి. యూనివర్సల్ హెల్త్ స్కీం తెచ్చాం. దీంతో పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయి" అని చెప్పారు. "మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు... నేనేదో పొడిచేశానని మాట్లాడుతున్నాడు" అంటూ జగన్ ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. భూమి ఇచ్చినంత మాత్రాన మెడికల్ కాలేజీ అయిపోదని... రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అని అన్నారు. ఫౌండేషన్ వేసి, రిబ్బన్ కట్ చేసి, ఏదో చేశానని చెప్పుకుంటున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రండి... మెడికల్ కాలేజీలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ఇదే సమయంలో, నేపాల్‌లో ఆందోళనల కారణంగా చిక్కుకుపోయిన 200 మంది తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చే బాధ్యతను మంత్రి నారా లోకేశ్ కు అప్పగించినట్లు సీఎం వెల్లడించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

### కూటమి ఐక్యంగా పనిచేస్తుంది: పవన్ కల్యాణ్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పార్టీలు వేరైనా ప్రజా శ్రేయస్సు కోసం కూటమి ఐక్యంగా పనిచేస్తుందని అన్నారు. రాయలసీమలో కరవును పారదోలి అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు లేకుండా గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని గుర్తుచేశారు. రాయలసీమకు 200 టీఎంసీల నీటి హామీని త్వరలోనే అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రైతన్నలకు భరోసా లభించిందని, 'అన్నదాత సుఖీభవ' కింద తొలి విడత సాయం అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకాలతో మహిళలకు అండగా నిలిచారని, చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ 'రతనాల సీమ'గా మారుతోందని ఆమె అన్నారు.

# చరిత్రలో ఇదే తొలిసారి.. వాళ్లను చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నది

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక ట్వీట్ పెట్టారు. 'అసెంబ్లీలో యూరియా కొరత, వరదల మీద చర్చ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తే, మాకు యూరియా, వరదల కంటే బురద రాజకీయాలే ముఖ్యమన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి, కక్ష సాధింపు చర్యలే లక్ష్యంగా ఆదరాబాదరాగా ఆదివారం సభను నిర్వహించి, అర్ధంతరంగా, అసంపూర్తిగా ముగించారు. ఈ ప్రభుత్వానికి రైతుల కష్టాలపై చర్చించే సమయం లేదు, సామర్థ్యం లేదు. దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు తెలంగాణ రైతాంగానికి పెనుశాపంగా మారింది. భారత దేశ చరిత్రలో యూరియా కోసం రైతులు ఇంతగా తిప్పలు పడ్డ పరిస్థితులు ముందెన్నడూ లేదు. చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలన వల్ల పంట పొలాల్లో ఉండాల్సిన రైతులు యూరియా కోసం నడిరోడ్ల వెంట బారులు తీరుతున్నారు. ఆధార్ కార్డు, పాస్ బుక్కులు చేత పట్టుకొని యూరియా బస్తా కోసం పడిగాపులు కాస్తున్నారు. పండుగ లేదు.. పబ్బం లేదు.. వాన లేదు.. ఎండ లేదు.. రాత్రి లేదు.. పగలు లేదు.. క్యూలో నిలబడుతున్నారు.. అలసి పడిపోతున్నారు.

### ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.. ఈ 9 తొమ్మిది యూనియన్స్ కు గుర్తింపు

ఓపిక లేక క్యూలో చెప్పులు, పాస్‌బుక్కులు, అట్ట డబ్బాలు, ఖాళీ సీసాలు, రాళ్లు పెట్టి రోజుల పాటు నిరీక్షిస్తున్నారు. పత్తి పూత దశలో ఉంది.. ఇప్పుడు యూరియా వేయకపోతే దిగుబడి రాదు అని ఒక రైతు.. వరి పొట్ట దశలో ఉంది.. యూరియా చల్లకపోతే పంట వేసి వృథం అని మరొక రైతు పడుతున్న ఆవేదన చూస్తే గుండె తరుక్కుపోతున్నది. రాష్ట్రంలో నెలకొన్న యూరియా సంక్షోభానికి నిన్న సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లో కట్టలు తెంచుకున్న రైతుల ఆగ్రహమే నిదర్శనం. ప్రభుత్వ యంత్రాంగం మీద అసహనంతో జుట్లు పట్టుకొని



కొట్టుకోవాల్సి రావడమే కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనం. ఎక్కడిక్కడ హైవేలెక్కి ధర్నాలు చేస్తున్న రైతన్నల ఆగ్రహ జ్వాలలే నిదర్శనం.

### మానసిక సమస్యలకు మంత్రి శ్రీధర్ బాబు సొల్యూషన్

ఇది కాంగ్రెస్ తెచ్చిన సంక్షోభం.. సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల రైతన్నకు వచ్చిన సంక్షోభం. యూరియా అడిగిన పాపానికి రైతుల చెంపలు చెల్లుమనిపించిన సోకాల్డ్ ప్రజా పాలన ఇది. 22 నెలల పాలనలో యావత్ తెలంగాణ రైతాంగాన్ని నడి రోడ్డు మీదకు ఈడ్చిన దుర్మార్గ పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది, రేవంత్ రెడ్డిది. కేసీఆర్ పాలనలో సకాలంలో సరఫరా అయిన యూరియాను ఇప్పుడు ఎందుకు చేయలేకపోతున్నారు. పాలకులు మారగానే పాలసీలు మారిపోతాయా? రైతుల కష్టాలు తీర్చని ప్రభుత్వం ఉండి ఏం లాభం. కేంద్రం నుంచి యూరియా తెప్పించడంలో, సరఫరాలో ఈ ప్రభుత్వానికి ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకపోవడం శోచనీయం. రాష్ట్రంలో రెండు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తుండటం దారుణం. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం. రైతు డిక్లరేషన్ అని దగా చేసారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో పచ్చి మోసం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కన్నీళ్లు పెట్టిస్తున్నారు. అరిగోస పెడుతున్నారు. జై కిసాన్ అని నాటి కాంగ్రెస్ అంటే, నై కిసాన్ అని నేటి రేవంతు అంటున్నాడు.

### మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం: ఎంపీ రఘునందన్ రావు

బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడం తప్ప చేస్తున్నదేం లేదు. బీజేపీ, కాంగ్రెస్ నిర్లక్ష్యం వైఖరి రైతాంగానికి మరణశాసనంగా మారింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 10శాతం తగ్గించడంతో ఆయిల్ ఫాం రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై సుంకాన్ని ఎత్తివేయడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టై బాధ పడుతున్నారు. ఇక యూరియా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వైఖరి వల్ల రైతులు కంటి నిండా నిద్ర పోని పరిస్థితి. ఇన్ని సమస్యలు రైతులను చుట్టుముడుతున్నా ఇక్కడి బీజేపీ(%దీపీూ%), కాంగ్రెస్ ఎంపీలకు ఉలుకు లేదు, పలుకు లేదు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణకు చేస్తున్నది ఏమున్నది. ఏమీ లేదు. శుష్క ప్రియాలు శూన్య హస్తాలు.

### తెలంగాణలో మళ్లీ వర్షాలు.. ఆ జిల్లాలకు హెచ్చరిక

పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపును ఉపసంహరించుకోవాలని, పత్తిపై ఎత్తివేసిన దిగుమతి సుంకాన్ని యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనికి మాలిన డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని, రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా చేయడంపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేదంటే యూరియా కోసం రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాం' అని హరీష్ రావు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# 'రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం మోదీ, షాకు లేదు'

మొదటి పేజి తరువాయి

సహజం. రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం. మహత్మా గాంధీ, సర్దార్ వల్లాభాయ్? పటేల్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడే జన్మించి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. వీరిద్దరూ ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. ఈ దేశం ఐక్యంగా ఉండడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులే. కానీ మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు."

### మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు

అటు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితాలపై స్పందించిన ఖర్గే, ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల యుద్ధమనేది సాధారణమని వ్యాఖ్యానించారు. తమకు మెజార్టీ లేదని, తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు కాంగ్రెస్? ఎంపీ మనీశ్? తివారీ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్? ఓటింగ్?పై దర్యాప్తు జరగాలని కోరారు. "ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఒకవేళ ఇండీ కూటమి నుంచి క్రాస్ ఓటింగ్? జరిగితే కచ్చితంగా దర్యాప్తు చేయించాలి. క్రాస్ ఓటింగ్ అనేది చాలా తీవ్రమైన అంశం. ఇప్పుడు మీరు చెబుతున్నది నిజమా కాదా అని శాస్త్రీయమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. అంతకుముందే ఇండీ కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందంటూ కేంద్ర మంత్రి కిరణ్? రిజిజు ఎక్స్?లో పోస్ట్ చేశార. "ఇండీ కూటమిలోని కొందరు ఎంపీలకు నా ధన్యావాదాలు. కొందరు వారి మనసాక్షి ప్రకారం ఉపరాష్ట్రపతి



ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్?కు ఓటు వేశారు. కానీ మా ఎన్డీఏ కుటుంబ సభ్యులు మాత్రం ఐక్యంగా ఉన్నారు. నిజమైన దేశభక్తుడు, సమర్థుడైన ఉపరాష్ట్రపతిని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యావాదాలు." అని కేంద్ర మంత్రి కిరణ్? రిజిజు అన్నారు.

### రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ

పార్లమెంటు ఉభయసభల్లో సీట్లు 788 ఉండగా రాజ్యసభలో ఆరు, లోక్‌సభలో ఒకటి ఖాళీగా ఉండటంతో 781 మందికి ఓటువేసే హక్కు లభించింది. కి చెందిన ఏడుగురు, 4, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన ఒకరు ఓటింగ్‌కు దూరంగా ఉండగా 769 మంది ఎంపీలకు ఓటింగ్ అవకాశం దక్కింది. పోలింగ్ ముగిసేటప్పటికి 767 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెల్లని ఓట్లు 15 చొప్పున ఉండగా చెల్లుబాటైన ఓట్లలో ఎన్డీయే అభ్యర్థికి 60.10శాతం, ప్రతిపక్షాల అభ్యర్థికి 39.89శాతం ఓట్లు వచ్చాయి. అయితే రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ రాగా, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆ మేరకు తగ్గాయి. ప్రతిపక్షాలవైపు ఉన్నవారు అభ్యర్థికి క్రాస్ ఓటింగు చేసినట్లు స్పష్టమవుతోంది. దాదాపు 40 మంది ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓట్లువేశారని లోక్‌సభలో చీఫ్ విప్ సంజయ్ జాయస్‌వాల్ చెప్పారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వినాయక్ నగర్ లో గల ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజేత కథనానికి స్పందించిన అధికారులు

## తొట్టిని నీటితో నింపిన గ్రామపంచాయతీ సిబ్బంది




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలం దాద్ పల్లిలో కొన్నేళ్లుగా పశువుల నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి అని విజేత పత్రికలో "పశువుల నీటి తొట్లను పట్టించుకోని ప్రభుత్వ అధికారులు." పేరుతో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన సంబంధిత అధికారులు హుటాహుటిన తొట్టిని నీటితో నింపారు. దాద్ పల్లి గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో మరొక తొట్టి నిర్మాణం ఎప్పుడు అవుతుందో తెలియదన్నారు. మిగిలిన గ్రామాలలోనూ ఇదేవిధంగా నీటి తొట్టిలను ఉపయోగించి మూగజీవాల దాహాన్ని తీర్చాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# బానిస బతుకుల విముక్తి కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ

### పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలి కె ఎల్ ఆర్




**అక్షర విజేత మహేశ్వరం :** భూమి కోసం, భుక్తి కోసం... విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటితరం మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఇవాళ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, పెద్దవూర సైదులు, మార్కెట్ కమిటీ సభ్యులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కూతురి జ్ఞాపకార్థం వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసిన బజారు బిక్షపతి

### వృద్ధులకు స్వయంగా భోజనాలు వడ్డించిన సీఐ మహేందర్ రెడ్డి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మాతా పితరుల సేవాసదనంలో ప్రముఖ ప్రజా సేవకుడు బజారు బిక్షపతి కూతురు దీక్షిత పుట్టినరోజు జ్ఞాపకార్థంగా బుధవారం ఇబ్రహీంపట్నం వినోబాభావే నగర్ లో గల మాతా పిత్రుల సేవాసదనంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వృద్ధులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన కూతురి పుట్టినరోజు జ్ఞాపకారంగా బజారు బిక్షపతి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా మంచి విషయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి చాలా అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు కూడా కొనసాగించే విధంగా దేవుడు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, ఏడిసి ఆంజనేయులు, ఎస్సై రామకృష్ణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ధనం నరసింహ, శ్రీనివాస్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయాలలో సమర్ధవంతంగా సేవలు అందించాలి

### ఆపద మిత్ర' మాస్టర్ ట్రైనర్లకు అదనపు కలెక్టర్ హితవు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు ఆపద మిత్ర వాలంటీర్లు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను కలిశారు. జిల్లాలో 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లు మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకోగా, వారిలో నిజామాబాద్ జిల్లా నుండి ఐదుగురిని, ఖమ్మం జిల్లా నుండి ఐదుగురు, నల్లగొండ జిల్లా నుండి పది మందిని మాస్టర్ ట్రైనింగ్ కోసం ఎంపిక చేసి బెంగళూరులోని ఆర్.ఏ.ముండ్ కూరు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అకాడమీలో 21 రోజుల పాటు మరింత మెరుగైన శిక్షణ అందించారు. నిజామాబాద్ జిల్లా నుండి ఎన్.సురేఖ, జె.జమున, బి.రాజు, టి.వెంకటేష్, జి.సునీల్ లు శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వారిని అభినందిస్తూ, మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్లను అందజేశారు. మూడు వారాల పాటు బెంగళూరులో అందించిన శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున, విపత్తు సమయాలలో తక్షణమే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు మిగతా వాలంటీర్లకు విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి అనే అంశాలపై మెళుకువలు తెలుపాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల వలె సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, మాస్టర్ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాల గురించి వివరాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా యూరో యూత్ ఆధ్వర్యంలో వినాయకుడు శోభాయాత్ర





### కనివిని ఎరగని రీతిలో వినాయకుడి ఊరేగింపు..

### రంగురంగుల విద్యుత్ దీపాలు..

### దారి పొడవునా కళాకారుల నృత్య ప్రదర్శనలు..

### భక్తులను మంత్రముగ్ధులను చేసిన టీం శివ యువసేన గణనాథుని శోభాయాత్ర..

### ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలో ని కాప్రా ఓల్డ్ విలేజ్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాప్రాలో టీం శివ యూరో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం ఊరేగింపు లో భాగంగా కాప్రా చుట్టుపక్కల ప్రాంతాలు దద్దరిల్లేల అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు ఇసుకవేస్తే రాలనంతమంది హాజరు అయ్యారు. యూరో యూత్ అసోసియేషన్ నిర్వాహకులు గోగిగర్ శివకుమార్, గోగికర్ నవీన్ కుమార్ అక్షయ మోటార్స్ అధినేత సి ఎండి ఆధ్వర్యంలో గత 12 రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథున్ని మేళా తాళాలు బజా భజంత్రీల మధ్య దే దివ్య మానవమైన విద్యుత్ కాంతులలో కాప్రా చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రదర్శనలు త్వరలో వచ్చిన వేలాది భక్తులను ఆకట్టుకున్నాయి. రకరకాల కళాకారుల నృత్యాల భారీ ప్రదర్శన మధ్య గణనాథునికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్ మరియు మాజీ కార్పొరేటర్లు, పారిశ్రామికవేత్తలు, వివిధ పార్టీల నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు. అంతేకాకుండా టీం శివ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.




# ఘనంగా గురునానక్ యూనివర్సిటీలో 2వ ఓరియంటేషన్ డే




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గురునానక్ యూనివర్సిటీలో బిబిఎ, బిసిఎ విద్యార్థుల కోసం 2వ ఒరియంటేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని గురునానక్ యూనివర్సిటీ 2025-2026 సంవత్సరానికి సంబంధించి క్యాంపస్‌లో బిబిఎ, బిసిఎ కోర్సుల్లో చేరిన కొత్త విద్యార్థుల కోసం రెండవ ఒరియంటేషన్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్, డా.హెచ్.ఎస్.సైనీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తమ సామర్థ్యాలను గుర్తించుకొని, విద్యను ప్రయోజనకరంగా మలచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ తన సందేశం ద్వారా విద్యార్థులు వారి తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు సమయ నిర్వహణతో విద్యను సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.విశాల్ వాలియా, రెజిస్ట్రార్ డా.సి.కలయరాసన్, రెక్టర్ ప్రొఫెసర్ సలారియా, డీన్, మేనేజ్మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్ (యూఐసీఎస్ఏ), డా.పి.పార్థసారధి, డైరెక్టర్ ప్లానింగ్, డా.రోజ్ మేరీ, హెడ్ యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్ డాక్టర్ దేబశీష్ పాండా, కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ మహేంద్రన్ బోట్లగుంట డీన్ ఆర్ అండ్ డి ఇతర విభాగ అధిపతులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మంచి విద్యాభ్యాసంతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని సూచించారు.

# కాసిపేట 1 ఇంక్లైన్ పనులను పరిశీలించిన జనరల్ మేనేజర్ రాధాకృష్ణ



**అక్షర విజేత బెల్లంపల్లి :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ %చీ%. రాధకృష్ణ మొదటిసారి గా కాసిపేట 1 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ లో పనులను పర్యవేక్షించారు. సంస్థ మొక్క లక్ష్యాలను, ఉత్పత్తి, ఉత్పాదకతలను, రక్షణ కూడిన ఉత్పత్తి తీసి సంస్థ కు మంచి పేరు తీసుకురావడంలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఆలోచించి,ఓపికతో అనుభవము కలిగిన వారి సలహాలతో పని చేయాలని,మందమర్రి ఏరియాలో కాసిపేట 1 గని మంచి ఉత్పత్తిని తీసుకురావాలని అన్నారు.గతంలో నేను కాసిపేట గనిలో పనిచేసినప్పుడు ప్రతి ఒక్కరు సమిష్టి గా పని చేసి లక్ష్యాన్ని అందిగామించేవారమని, ఉత్పత్తి తీసుకురావదానికి అందరుకలసికట్టుగా పని చేశారు. క్రమశిక్షణ కు కాసిపేట ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని అన్నారు. సరైన పని ముట్లను ఉపయోగించి,నైపుణ్యత తో పని చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి నుండి హెల్మెట్ పెట్టుకునిరావాలని,గని లో రక్షణలో పని చేయాలని అప్పుడే అందరు సంతోషంగా ఉండడం వల్ల ఆర్థికంగా కూడా బలంగా ఉంటామని అన్నారు. మందమర్రి గ్రూపు ఏజెంట్ శ్రీ డి.రాంబాబు మాట్లాడుతూ సంస్థ ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడానికి అందరం కృషి చేయాలని అన్నారు. మేనేజర్ డి.సతీష్ మాట్లాడుతూ కంపెనీ ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేస్తామని, ఈ కార్యక్రమంలో కాసిపేట సేఫ్టీ అధికారి శ్రీ నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,అండర్ మేనేజర్ హిమాలయ, సంక్షేమాధికారి మీర్జా గౌస్ జీషాన్,సర్వేయర్ ప్రభాకర్,ఖాన్ పాల్గొనడం జరిగింది.

# ఇన్సాస్ ఆయుధం దొంగతనం కేసులో నావి కానిస్టేబుల్ మరియు తన సోదరుణ్ణి అరెస్ట్ చేసిన ముంబై క్రైమ్ పోలీసులు

### నిందితున్ని అరెస్టు చేయడంలో జిల్లా పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైందని అభినందించిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం ఎలుకపల్లి గ్రామానికి చెందిన దుబ్బల రాకేష్ తండ్రి రమేష్ వయసు 22 సంవత్సరాలు 2023లో నావిలో ఉద్యోగం సంపాదించి 2025 ఫిబ్రవరి వరకు ముంబైలోని నావి శాఖలో విధులు నిర్వహించాడు అనంతరం బదిలీపై కేరళ రాష్ట్రం ఎర్నాకులంలో విధులు నిర్వర్తిస్తున్నాడు సోదరుడి సహకారంతో ఆయుధం దొంగిలింప సెప్టెంబర్ 6వ తేదీన రాకేష్ ముంబైలోని నావి కేంద్రానికి వెళ్లి అక్కడి సెంట్రీ స్థలం నుండి తన సొంత సోదరుడు ఉమేష్ సహకారంతో ఒక ఐ ఎన్ ఎస్ ఏ ఎస్ ఆయుధం 3 మ్యాగ్జిన్లు 40 రౌండ్లు అక్రమంగా దొంగిలించారు అనంతరం వీరు తమ స్వగ్రామమైన పెంచికల్పేట్ మండలం ఎలకపల్లి కి చేరుకున్నారు ముంబై క్రైమ్ పోలీసుల విచారణ అరెస్ట్ ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపిన ముంబై క్రైమ్ పోలీసులు ఆధారాలను సేకరించి నిందితులు రాకేష్ ఉమేష్ లను బుధవారం రోజు వేకువజామున అరెస్టు చేశారు వారి వద్ద నుండి ఐ ఎన్ ఎస్ ఏ ఎస్ ఆయుధం 3 మ్యాగ్జిన్లు మరియు 40 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు జిల్లా పోలీస్ అధికారుల సహకారం ఈ కేసులో ముంబై క్రైమ్ పోలీసులకు సహకరించిన కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్ మరియు ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ అభినందించారుజిల్లా ఎస్పీ హెచ్చరిక జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ దేశ భద్రతకు సంబంధించిన ఆయుధాల దొంగతనం వంటి ఘటనలు అత్యంత తీవ్రమైన నేరాలు ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ప్రజలు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి సమాజ భద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని హెచ్చరిస్తూ తెలిపారు

# మర్పల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం







### కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### ప్రజా పాలనలో రైతులకు అందని యూరియా

### ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే జనతా గ్యారేజీల పార్టీ కార్యాలయం

### మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం రాష్ట్ర స్థాయి జనతా గ్యారేజ్‌గా మారినట్లే, మర్పల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం కూడా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే జనతా గ్యారేజ్‌లా పనిచేస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైతులు యూరియా కోసం కష్టపడుతుంటే వారిని పరామర్శించే నాయకులపై కేసులు పెడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదనీ ఆయన స్పష్టం చేశారు. ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క కూర్చున్నారని గుర్తుచేసిన ఆయన, అప్పుడు ఉన్న బంగారు బాత్రూంలే వాడుతున్నారా? అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై కూడా డాక్టర్ ఆనంద్ విమర్శలు గుప్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులను మరచి రాజకీయాలు మాట్లాడడం సమంజసం కాదని, నిజంగా రాజకీయాలే చేయాలనుకుంటే రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యాలయం కేవలం పార్టీ కార్యక్రమాలకే కాకుండా ప్రజల అవసరాల కోసం కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చేయాల్సిన పనులు, ఆన్లైన్ సేవలను ఉచితంగా అందించే కేంద్రంగా పార్టీ కార్యాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రతిరోజు ఒక నాయకుడు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. డాక్టర్ మెతుకు ఆనంద్, మర్పల్లి మండల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మధుకర్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అశోక్, పార్టీ ప్రధాన కార్యదర్శి మధుకర్ ముదిరాజ్, బట్టు రమేష్, రైతుబంధు మాజీ అధ్యక్షుడు నాయబ్ గౌడ్, రాచన్న, జైపాల్, రహీం మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబోయి.... కుక్కలు



### నిజామాబాద్ నగరంలో కుక్కల సైర విహారం

### ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుంటున్న ప్రజలు

### చోద్యం చూస్తున్న ఎంహెచ్ఓ, మున్సిపల్ అధికారులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు డివిజన్లో వందలాది కుక్కలు సైర విహారం చేస్తున్నాయి. కుక్కలను చూస్తేనే చిన్నారుల నుంచి పెద్దల వరకు జంకుతున్నారు. ఏ డివిజన్ వెళ్లిన గుంపులు గుంపులుగా కుక్కలు కనిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో కుక్కలు చిన్నపిల్లలను కరచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, అలాగే స్కూల్ పిల్లల్ని, కాలనీ వాసుల్ని కుక్కలు కరవడంతో హాస్పటల్ వైపు పరిగెత్తిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అంతేకాకుండా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ దావాఖానలో కుక్క కాటుకు గురైన కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. కొన్ని కాలనీలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ వచ్చిన వాళ్లపై ఎగబడుతున్నాయని ఎంహెచ్ఓ కు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఇప్పటివరకు ఎవరు పట్టించుకోకపోవడం విడ్డూరం. ఏ డివిజన్ వెళ్లిన కుక్కల భయంతో నగర ప్రజలు భయపడుతుంటే మున్సిపల్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 19 వేల కుక్కలు ఉన్నట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ కుక్కలకు యాంటీ రేబిస్ టీకా ఇవ్వడం ద్వారా కుక్క కరిచిన ఏమీ కాదని అధికారులు తెలుపుతున్నారు. ఈ టీకాను మున్సిపల్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందని, వారు పట్టుకునే టీం ద్వారా ఈ టీకాను వేయిస్తారని తెలిపారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నారు. వీటిని నివారించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. అయితే గత కొన్ని నెలల క్రితం మున్సిపల్ కార్పొరేషన్ లో డివిజన్ లలో కుక్కలను పట్టుకోవడానికి టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశారు. కానీ అది మునాళ్ళ ముచ్చటగానే మారింది. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లు నగరంలో కుక్కలు సైర విహారంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప వాటిని నియంత్రించలేమని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి







### రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం కోట్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడి, చౌక ధర దుకాణాలను కమిషన్ సభ్యులు భారతి, శారద , ఆనంద్ లతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రజల, విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేసిన వివరాలను పరిశీలించిన కమిషన్ సభ్యులు సిబ్బందిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలు మండల కేంద్రంలో 24 గంటలపాటు వైద్య సేవలు ఉండాలని అదేవిధంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. కమిషన్ చైర్మన్ పర్యటనలో డిఆర్డిఏ శ్రీనివాస్, డిఇఓ రేణుకా దేవి, డీఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి కి మరో రెండు రోజులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 2025 – 26 విద్యా సంవత్సరం కు గాను ప్రభుత్వ , ప్రైవేటు, ఎయిడెడ్ , ఇతర అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ల లాగిన్ ఓపెన్ చేసి ఈనెల 11, 12 తేదీలలో రెండు రోజులు అవకాశాన్ని ఇంటర్ బోర్డు కల్పించిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. ఇంటర్ బోర్డు ఆదేశానుసారం ప్రైవేటు కళాశాలలో నామినల్ రోల్ కరెక్షన్ కోసం గాను ప్రతి విద్యార్థికి 200 రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఎలాంటి రుసుము లేకుండా అడ్మిషన్ లాగిన్ మార్పుల కోసం అన్ని పనులు పూర్తి చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక మరోసారి అడ్మిషన్ లాగిన్ ఉండదని తెలిపారు.

# ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు





**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు వంటేరు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, జస్వంత్ రెడ్డి,గాడి పల్లి భాస్కర్, గణేష్ ఐలయ్య ముదిరాజ్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కలపల్లీ పోడు రైతుల సమస్యను జిల్లా అటవీ శాఖ అధికారీ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ (ఐ ఎఫ్ ఎస్ ) తో కలిసి సమస్య వివరించిన ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ నియోజకవర్గం బుధవారం రోజు రెబ్బెన మండలం లో తక్కల పల్లి లో పోడు రైతులకు అటవీ శాఖ అధికారులు చేస్తున్న ఇబ్బందుల గురుంచి స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారీ పోడు చేసుకుంటున్న రైతులతో కలిసి వీరు గత 18 సంవత్సరాల నుండి పంటలు వేసుకొని మామిడి తోటలు మరియు బోర్ వెల్స్ వేసుకొని పంటలు సాగు చేసుకుంటున్నాము అనీ అలాగే అప్పటి రెవిన్యూ రికార్డులలో ఫహని లో కూడా రైతుల పేర్లు నమోదు అయ్యాయి అని వారికి ఏలాంటి భూమి లేని నీరు పేదల అని శ్యామ్ నాయక్ జిల్లా అటవీ శాఖ అధికారీ వివరించారు జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ తక్కలపల్లీ సాగు చేస్తున్న పోడు రైతులకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు త్వరలో రెబ్బెన రేంజ్ అధికారి అక్కడి స్థానిక అధికారులతో కలిసి సమస్య పరిష్కారం కోసం తక్కలపల్లి పోడు రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా రైతుల పట్ల మానావియా కోణంలో అలోచించి సమస్య పరిస్కారం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో వారి వెంట స్థానిక నాయకులు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మోడెమ్ సుదర్శన్ గౌడ్ సినీయర్ నాయకులు ఎండి నిజాం గాజుల రవీందర్ మోడెమ్ చిరంజీవి గౌడ్ ఇందురి మహేందర్ సంగెంవిలాస్ ఎలిగాల భీమేష్ పుప్పాల సుధాకర్,తక్కళ్లపల్లి పోడు రైతులు పలువురు నాయకులు ఉన్నారు

# గరిడేపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు



**అక్షర విజేత గరిడేపల్లి :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని గరిడేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లుట్ల వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్రిపురం అంజన్ రెడ్డి, పెండెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ నిజాం పాలనలో దొరల దౌర్జన్యాలకు, పెత్తందారుల అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాచరికానికి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం సామాన్య ప్రజల్లో చైతన్యం రగిలించిందని, ఆమె త్యాగం చిరస్మరణీయం అని అన్నారు. 1985 సెప్టెంబర్ 10న చాకలి ఐలమ్మ కన్నుమూశారని, ఆమె స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కడియం వెంకటరెడ్డి బండ నర్సిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపుర సుధాకర్ రెడ్డి, గరిడేపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గెల్లి సతీష్, గ్రామ నాయకులు ఎడవెల్లి రామకృష్ణ, చిక్కుల పిచ్చయ్య, ఎడవల్లి వీరస్వామి, వై రామకృష్ణ, చిక్కుళ్ళ వెంకన్న, ఎడవల్లి అంజమ్మ, ఎడవెల్లి సాయమ్మ, కే. నరసమ్మ, సిహెచ్ నాగార్జున, వై. అంజయ్య, సిహెచ్ వినోద్, మాచర్ల పుల్లయ్య, అనంత్ వీరబాబు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం మోమిన్ పెట్ ఎస్సై అరవింద్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జాతీయ న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13న వికారాబాద్ కోర్టు ప్రాంగణంలో రాజీతో సమస్యలను పరిష్కరించుకోవాలని మోమిన్ పేట ఎస్సై అరవింద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్తి తగాదాలు మొదలగు అన్ని కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. అన్ని రకాల క్రిమినల్, సివిల్ కేసులను జాతీయ లోక్ అదాలత్ నందు, ఇరువర్గాల కక్షిదారులు, అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు అన్నారు. మోమిన్ పేట పరిధిలోనీ ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ మార్గాన్ని అనుసరిస్తూ సమస్యకు పరిష్కారము పొందవచ్చన్నారు.

# చేబర్తి లో చాకలి ఐలమ్మకు ఘన నివాళి

### తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్



**అక్షర విజేత గజ్వేల్ :** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుదవారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ భూమి భుక్తి కోసం అణగారిన వర్గాల కోసం సాయుధ తెలంగాణ పోరాట ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన వీర నారి చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిద్ధేశ్వర్, తాజా మాజీ కో ఆప్షన్ సభ్యుడు గుర్రాల సురేష్,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం, మాజీ అధ్యక్షుడు బబ్బూరి నర్సింలు,నాయకులు ఎర్రబాగు రఘుపతి,తిరుపతి,చంద్రం,కొండా బాలకృష్ణ,గంగాధర్,బాలస్వామి,నర్సింలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు పై దృష్టి వహించాలి

### జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి తిరుమలపూడి రవికుమార్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతి అధ్యాపకుడు విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా మొదటి పీరియడ్ లోనే హాజరు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి తిరుమలపూడి రవికుమార్ ఆదేశించారు. బుధవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన అధ్యాపకుల, బోధనేతర సిబ్బంది తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి అధ్యాపకుడు కళాశాలకు హాజరు కాని విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, వారిని కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధ్యాపకులు ప్రతి నెల పరీక్షలతో పాటు ప్రతిరోజూ స్లిప్ టెస్ట్ లు నిర్వహించి మార్కులను రిజిస్టర్లలో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమన్వయంతో అన్ని సబ్జెక్ట్ లలో సన్నద్ధం చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని బోధనేతర సిబ్బందినీ ఆదేశించారు ప్రతి విద్యార్థి అపార్, పెన్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ కోరిన మేరకు అదనపు అధ్యాపకుల కొరత తీర్చేందుకు ఇంటర్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు.

# ఉచిత మెటీరియల్ పంపిణీ చేసిన జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హిస్టరీ అధ్యాపకులు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ సెల్ అధికారి నరసయ్య తన సొంత డబ్బులతో సమకూర్చిన హెచ్. ఈ .సి. స్టడీ మెటీరియల్, నోట్ బుక్కలను జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి తిరుమలపుడి రవికుమార్ చేతుల మీదుగా బుధవారం 60 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని రాణించాలని అన్నారు. ఉచిత మెటీరియల్ అందజేసిన నర్సయ్యను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తో పాటు ప్రిన్సిపల్ బుద్దిరాజ్ అభినందించారు.

## అల్ప్రాజోలం రవాణా చేస్తున్న వ్యక్తి పట్టివేత



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** కృత్రిమ కల్లు తయారిలో వాడే నిషేధిత పదార్ధం అల్ప్రాజోలం రవాణా చేస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పట్టుకున్నారు. అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నగరంలోని గోశాలరోడ్డులో తనిఖీలు చేపట్టగా కొజ్జకాలనీకి చెందిన అబ్దుల్ మాలిక్ దేనని అనే వ్యక్తి తన స్కూటి ఏపీ 25 ఏక్యూ 5402లో అక్రమంగా నిషేధిత పదార్ధమైన అల్ప్రాజోలం 609 గ్రాములను రవాణా చేస్తుండడంతో ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విలాస్ రావు ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ స్వప్న, రాంకుమార్, హెడ్ కానిస్టేబుళ్ళు రాజన్న, నారాయణరెడ్డి, హమీద్, శివ, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా 5 ట్రాక్టర్లు సీజ్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం జిల్లా రెబ్బెన మండలంలోని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 5 ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారుల సంయుక్త తనిఖీల్లో పట్టుబడ్డాయి ఇసుక లోడ్ తో ఉన్న మూడు ట్రాక్టర్లు,రెండు ఖాళీ ట్రాక్టర్లు ఎటువంటి ఇంజన్ నెంబర్ ట్రాలీ నెంబర్ లేకుండా దొరికాయని వీటిని వెంటనే స్థానిక రెబ్బెన పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని అదేవిధంగా వీటిపై మోటర్ వెహికల్ చట్టం భూగర్భ గనుల శాఖ నిబంధన జల వనరుల రెవెన్యూ శాఖల చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు తెలియజేశారు ఇట్టి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లో ఇదివరకే దొరికిన తిరిగి అదే అక్రమా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రెబ్బెన తాసిల్దార్ సూర్య ప్రకాష్ వివరాలు తెలిపారు

## చర్లపల్లి డివిజన్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో 80 లక్షల నిధుల మంజూరు..





**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లి లో గవర్నమెంట్ స్కూల్ వద్ద 80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పనులు ప్రారంభించినారు. చిన్న చర్లపల్లి గవర్నమెంట్ స్కూల్ రోడ్డు, పెద్ద చర్లపల్లి, లక్ష్మి నగర్ కలిపి 80 లక్షలు మంజూరు కావడంతో పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పర్యేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, డప్పు గిరి బాబు, శివ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,, రాజు గౌడ్, భూపాల్ రెడ్డి, ఏళ్ల రెడ్డి ,బాల రాజు, కోటేశ్ రెడ్డి, రెడ్డి నాయక్ ,సురేష్ ,రాము, రవి, వినయ్, లోక్నాథ్, శివ, లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులపై దాడులు, దూషణలు సహించం

## గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం



**అక్షర విజేత, దుండిగల్ :-** బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, దూషణలు, కులవివక్షాత్మక వ్యాఖ్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, సూరారం సీఐ సుధీర్ కృష్ణలకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు సమర్పించారు. సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ఫిర్యాదులో వివరించగా దొమ్మరి పోచంపల్లి గ్రామం దుండిగల్ పీఎస్ పరిధిలో ఆలయ గర్భగుడిలో పూజలు చేస్తున్న బ్రాహ్మణుడిపై ఒక వ్యక్తి అక్రమంగా గర్భగుడిలోకి ప్రవేశించి దాడి చేసిన ఘటన,సూరారం సంతోష్నగర్ సూరారం పీఎస్ పరిధి లో సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి ఇంటిపై పొరుగువారు పలుమార్లు దాడులు చేయడం, అసభ్య పదజాలంతో దూషణలు చేయడం, వ్యక్తిగత అవమానాలు చేయడం, శారీరక%-%మానసిక వేధింపులకు పాల్పడడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయని తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్లలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎటువంటి పరిణామం జరగకపోవడంతో, సమాజ గౌరవం దెబ్బతింటోందని, శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గోగులపాటి కృష్ణమోహన్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ "కులపరమైన దూషణలు, వ్యక్తిగత దాడులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. నిందితులపై చట్టపరమైన చర్యలు తప్పక తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి, సభ్యులు గడ్డం రాంబాబు, కార్యదర్శులు రాచపూడి ప్రభాకర్, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, అచ్యుతుని ఫణీంద్ర, గడ్డం గోవర్ధన్, వెంకటరమణ చారి, కులకర్ణి వెంకటరావు, లక్ష్మేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని సారంగాపూర్ లోని వార్డు నంబర్ 13లో ఏర్పాటు చేస్తున్న సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు అక్బర్ నవాజుద్దీన్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్ళ మధ్యలో మొబైల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల కుటుంబంలోని చిన్న పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. సెల్ టవర్ నిర్మాణాన్ని ఇళ్ళ మధ్యలో కాకుండా ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. సెల్ టవర్ నిర్మాణం పట్ల కాలనీ ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. సెల్ టవర్ నిర్మాణం ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరారు

## చాకలి ఐలమ్మ పోరాటం

## ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం

### మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే లిరసమయి బాలకిషన్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ భూమికోసం,భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ గారు చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ చింతపల్లి వేణురావు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి,మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,వల్లంపట్ల మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఎండి.సాదుల్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.సలీం, పట్నం శ్రీనివాస్,సంతోష్ రెడ్డి,కొట్టే వెంకన్న,దొంతుల శంకర్ లింగం, కూనబోయిన రఘు, ఒరుపుల రాములు,సదువాల సతీష్,దమ్మని మధు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడు ఉత్కం పరుశురాం

### ఉపాధ్యక్షుడు మామిడి శ్రీనివాస్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో బుధవారం ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు ఉత్కం పరుశురాం, ఉపాధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, క్యాషియర్ పెంకాసుల రమేష్ ను ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉత్కం పరశురాం మాట్లాడుతూ ట్రాక్టర్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు,ఈ కార్యక్రమంలో కూశాల అంజయ్య, ఏనుగుల మహేందర్, దొంతి మల్లయ్య, బత్తిని స్వామి, దామ అంజయ్య, కత్తి వీరయ్య, కూస నరేష్, అంతగిరి శ్రీనివాస్, చుక్క రమేష్, వరాల రాజు,పల్లె రాజు,దొంతి రవి, బత్తిని రాహుల్,ఉత్కం రాజు,తాడూరి లచ్చయ్య, ఏనుగుల రాజయ్య,కత్తి స్వామి, ఉత్కం వెంకటేశం, బిల్లవేని కన్నయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్, పెన్సిల్ వితరణ




**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని రేపాక గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల, తాళ్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 73 మందికి లైన్స్ క్లబ్ స్మార్ట్ సిటీ ఆఫ్ కరీంనగర్ కార్యదర్శి రొండ్ల ప్రభాకర్ రెడ్డి నోటుబుక్కులు, పెన్నులు,పెన్సిళ్లు, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పైకి రావాలని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు,చదువే వారి భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఆయన అన్నారు. లైన్స్ క్లబ్ స్మార్ట్ సిటీ ఆఫ్ కరీంనగర్ తరఫున సమాజసేవలో భాగంగా లైన్స్ క్లబ్ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈరోజు 73 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రేవతి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మీసాల లీల, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు (ప్రాథమిక పాఠశాల తలలపల్లె )నూనె శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు మాధవి లత, అబ్రార్ రహ్మద్,పంజ మల్లయ్య, అమరేందర్,కే శ్రీనివాస్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు, మీసాల హంసలీల, ఇరుమల్ల స్వప్న,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈసీఐఎల్ చౌరస్తాలో

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు




**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలో ని ఈసీఐఎల్ చౌరస్తాలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ తెలంగాణ భూపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ సి ఐ ఎల్ క్రాస్ రోడ్స్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ- చాకలి ఐలమ్మ ధైర్యవంతురాలు,భూ పోరాట యోధురాలు, తొలి తెలంగాణ భూపోరాటానికి నాంది పలికి తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు వర్గాల గౌరవం కోసం తన జీవితం అర్పించారని వారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలిని స్మరిస్తూ వారికి నివాళు లర్పించామన్నారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, బాబురావ్, జి సత్యనారాయణ, సంతోష్ చారి, మూర్తుజా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ ముందుకు

## రావాలని పిలుపునిచ్చిన కమిషనర్

## వెంకటేశ్వర్ నాయక్



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 27వ వార్డ్ దుండిగల్ తాండా-2 లోని గవర్నమెంట్ స్కూల్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించి పచ్చదనాన్ని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చిన్నారులలో పచ్చదనం పై చైతన్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్.టి. కార్పొరేషన్ నుండి నర్సింగ్ రావు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, వార్డ్ ఆఫీసర్ సుభాష్, స్కూల్ హెచ్ఎం నారాయణ రావు,మహిళా ఆర్పీలు శాంత, మంజుల, జవాన్ ఎల్లయ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ ఆర్ కాలనీ లో

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ మల్లన్నసాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, భూమికోసం, భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం,బాంఛన్ కాలముక్తా అనే రోజులు పోవాలని నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నిప్పుకనిక,దీరవనిత నేటి సమాజానికి స్ఫూర్తి అయిన మన తల్లి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు

## మర్కూక్ మండలంలో అదనపు

## జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆకస్మిక తనిఖీ







**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని గణేష్ పల్లి,గంగాపూర్,శివార్ వెంకటాపూర్ గ్రామాలను బుధవారం రోజు జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో మొదలైన ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ మండల తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి,ఎంపీడీవో అశోక్ కుమార్,స్పెషల్ ఆఫీసర్ సాగర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మర్కూక్ కేజీబీవీ పాఠశాల మరియు కళాశాలను అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆకస్మికంగా సందర్శించి,మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. భోజనశాల,స్టోర్ రూమ్,టాయిలెట్స్,క్లాస్ రూమ్స్ ను. క్లాస్ రూమ్స్ లో క్లాసేస్ ఐఫ్ పి పానెల్స్ ఉపయెగించి చెపుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకొవడం జరిగింది. విద్యార్థులను మెనూ గురించి అడిగి విటమిన్స్,కార్బోహైడ్రె ట్స్ ఎక్కువగా ఏ ఐటమ్స్ ఉంటాయి అడిగి తెలుసుకోవడం జరిగింది. పాఠశాలల్లో కల్పిస్తున్నటువంటి మౌలిక సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం కూరలను నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందినీ ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి ఎంత అని,సాధారణంగా ఎలాంటి కేసులు వస్తున్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు,వివిధ అంటువ్యాధులకు సంబంధించిన మెడికల్ పరికరాలు అన్ని పీహెచ్ సి లో తప్పనిసరిగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి,హౌసింగ్ ఏఈ విశాఖ,పంచాయతీ కార్యదర్శులు నవ్య,శ్రీనివాస్,వాణి ఉపాధ్యాయులు,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ఐ అతిపెద్ద ఎం.ఎస్.ఎం.ఈ ఎక్స్పో




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో శంషాబాద్ ఎస్-ఎస్ కన్వెన్షన్ లో బిఎన్ఐ గోనాట్ 2025 పేరుతో ఎంఎస్ఎంఈ ఎక్స్పో నిర్వహిస్తున్నామని బిఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తెలిపారు. బంజారా హిల్స్ తాజ్ డెక్కన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రెండు రోజుల ఈ ఉత్సాహాన్ని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని చెప్పారు. ఎమ్మెస్సీ మీ భవిష్యత్తు దేశ నిర్మాణంలో వాటి పాత్ర తెలంగాణ ప్రభుత్వం ఈ రంగాన్ని బలపరచడానికి తీసుకుంటున్న ప్రయత్నాలపై ఫైర్ సైడ్ చాట్లో పాల్గొననున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్పో, సెమినార్ ఇదేనన్నారు. 400 పరిశ్రమల్లో 4000 పైగా వ్యాపార యజమానులతో విస్తరించిన నెట్వర్క్ బిఎన్ఐ కే దక్కుతుంది. ఈ నగరంలో 13వ సంవత్సరం పూర్తి చేసుకుంటూ గొ నాట్ ఐదో ఎడిషన్ కు ఆహ్వానం పలుకుతుందన్నారు. భారతదేశం మరియు ఇతర దేశాల నుంచి 20వేలకు పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ బిఎన్ఐ గొ నాట్ 2025 స్థానిక వ్యాపారులను గ్లోబల్ స్టేజికి తీసుకెళ్లడానికి అనువైన వేదిక నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎన్ఏ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులందరికీ

## ఒకటో తారీకే వేతనాలు వెయ్యాలి

### టీజీ యూఈఈయు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటుపల్లి సధాకర్



**అక్షర విజేత గజ్వేల్ :** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు వెయ్యాలని టీజీ యూఈఈయు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటుపల్లి సధాకర్ అన్నారు. అలా వేయకపోవడం వలన ఉద్యోగులను మూడు కేటగిరీల విభజించి ఈరోజు విద్యుత్ సంస్థలు వేతనాలు వేస్తా ఉన్నారు. వేతనాలు ఈరోజు వరకు కొంతమంది ఉద్యోగులకు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంకు లోన్స్ చెక్ బౌన్స్ అయి ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ఉంది అని అన్నారు. ఈరోజు ప్రజలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామంటే విద్యుత్ ఉద్యోగులు అందరి కృషివలనే ఈరోజు విద్యుత్ వెలుగులు వస్తా ఉన్నాయి అన్నారు. ప్రభుత్వానికి కూడా మేనేజ్మెంట్ కూడా మంచి పేరు వస్తా ఉంది కానీ విద్యుత్ ఉద్యోగులలో మాత్రం చీకట్లు కమ్ముకుంటున్ననాయి .కాబట్టి మేనేజ్మెంట్ ఇప్పటికైనా ప్రతి నెల ఒకటో తేదీని సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి వేతనాలు వెయ్యాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు









### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### అమీన్పూర్ బంధం కొమ్ములో నూతన రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా ప్రారంభం..
### హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి..

**అక్షర విజేత పటాన్చెరువు :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలాలు అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము శ్రీకృష్ణ బృందావన్ కాలనీలో 11 కోట్ల 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 2 మిలియన్ లీటర్ల GLSR రిజర్వాయర్ పైపులైన్ వ్యవస్థను బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుమారు 300కు పైగా కాలనీలతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తలెత్తకుండా ఐదు రిజర్వాయర్లు నిర్మించామని తెలిపారు. నూతన కాలనీలలో సైతం మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తావినీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. నీటి కొరతకు ప్రత్యేకగా నిలిచి అమీన్పూర్ మున్సిపాలిటీలో నేడు ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత తమకే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పూర్తి సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్రశేఖర్, ఏఈ పూర్ణేశ్వరి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో రాందాస్ పల్లి









### చెత్త బండి రాకపోవడంతో చెత్తకుప్పలలో పేరుకుపోయిన చెత్త.
### నిర్వాహణ లేక శిథిలావస్థకు చేరిన పశువుల నీటి తొట్టీలు.
### ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు కంచలు ఏర్పరచాలి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రాందాస్ పల్లి అధికారుల అలసత్వం వల్ల సమస్యలతో సతమతమవుతుంది. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధి రాందాస్ పల్లిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్యల వలయంలో 3 వ వార్డు పుడకపోయింది. రాందాస్ పల్లిలో వారానికి ఒక్కరోజు మాత్రమే మున్సిపాలిటీ చెత్త బండి రావడంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతోంది. ఈ సమస్యకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో చెత్తను అక్కడే కాల్చుతున్నారు. చెత్తను కాల్చొద్దని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు అట్టి ఆదేశాలను బేఖాతరు చేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు. చెత్త కుప్పలు, కుప్పలుగా పేరుకుపోవడం వల్ల దుర్వాసనతో ఈగలు, దోమలతో అటుగా వెళ్లే ప్రయాణికులకు, గ్రామస్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే మూలిగె నక్కపై తాటి పండు పడ్డట్లు ఈ దుర్వాసన వల్ల మరిన్ని రోగాలు పెంచి పోషిస్తున్నట్లు ఉందని గ్రామస్తులు అధికారుల తీరుని ఎద్దేవాచేశారు. గ్రామపంచాయతీ ఉన్నప్పుడు మూగజీవాల దాహార్తిని తీర్చడానికి నీరందించే 4 నీటి తొట్లను ఏర్పాటు చేస్తే అందులో ఒకటి వినియోగంలో ఉంది. మరో తొట్టిని మొత్తానికి గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేశారు. ఈ తొట్టిలపై నిర్వాహన చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యం చేస్తున్నారని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిరుపయోగంగా ఉన్న మరో 2 నీటి తొట్లునీ సిద్ధం చేయాలని గ్రామస్తులు వాడల దేవయ్య, గొర్రెల కాపరి పోల రాజు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను నీటితో నింపి పశువులకు నీరందించే విధంగా ఉపయోగంలోకి తీసుకురావారని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్తులు, పశువులు తిరిగే చోట ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయి. చిన్న పిల్లలకు సైతం అందే విధంగా ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలు ఎలాంటి రక్షణ లేకుండా ఉన్నాయి. ప్రాణహాని జరగకముందుకే విద్యుత్ అధికారుల మేల్కొని ట్రాన్స్ఫార్మర్లకు చుట్టుకంచ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కంటోన్మెంట్ ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం











### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఒకటో వార్డు పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్లే గ్రౌండ్లో కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలను స్వీకరించి అధికారుల సమక్షంలో పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, రెవెన్యూ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, సివిల్ సప్లై అధికారుల సమక్షంలో ప్రజా సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, వార్డ్ వన్ ప్రెసిడెంట్ మారుతి, కాంగ్రెస్ నాయకులు సాంసంగ్ రాజు, ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15 న ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే బిగ్ డిబేట్ ను జయప్రదం చెయండి







### జార్జిరెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ

**అక్షర విజేత ఖమ్మం:-** పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే బిగ్ డిబేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ జార్జిరెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా జిల్లా కమిటీ పెవిలియన్ గ్రౌండ్ తెలంగాణ అమరవీరుల స్థూపం ప్రాంగణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మందా సురేష్, జిల్లా నేతలు పైండ్ల శ్యామల, రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి కారణంగా తెలంగాణలో విద్యా రంగం సంక్షోభంలో మునిగిపోయిందని వాపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్లు కావస్తున్న ప్రభుత్వ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి మాత్రం ఒక అడుగు ముందుకు పడలేదని అన్నారు. ప్రభుత్వ పెద్దలు,మంత్రులు తమ పర్యటనలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు కానీ విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో గత మూడేండ్ల నుండి సుమారు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ఉన్నాయని అన్నారు. నిధులు విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు,తల్లి తల్లిదండ్రులు కోరుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నది విమర్శించారు. మరోవైపు ప్రభుత్వ వసతి గృహాలు ప్రమాదకర స్థితిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. వర్షాకాలము ప్రారంభమైతే పై పెచ్చులు ఊడి పడే ప్రమాదకర పరిస్థితుల్లో ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలనే కనీస ఆలోచన ప్రభుత్వంలో కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడానికి ఎన్నికలలో కాంగ్రెస్ అనుకూల ప్రచారం చేసిన పార్టీలు, సంస్థలు నేడు విద్యా రంగంలో నెలకొన్న సమస్యల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తక్షణమే ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు ఎం రాణి, కృష్ణవేణి,బి,జంపన్న, సాయి, రోహిత్, సంతోష్, చరణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎంపీ ఈటల రాజేందర్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గం కాలనీలో ఉన్న తాగునీరు డ్రైనేజీ రోడ్లకు సమస్యను పరిష్కారం చేసేందుకు సహకరిస్తానని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గం కిరణ్, కార్తీక్ కాలనీ కాలనీలో ఏర్పాటుచేసిన పార్క్ ను ఆయన సందర్శించారు. కాలనీ వారే స్వయం డబ్బులు ఖర్చు చేసి పార్క్ నిర్మానం చేసినట్లు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ తెలిపారు. 30 ఏళ్ల కింద నిర్మించిన డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చేయాలని ఎంపీ ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎంపిక కావడం సంతోషకరమని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాల గౌరవం పెరిగిందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# ఎస్ జి పి ఏ టి అధ్యక్ష, కార్యదర్శులుగా పుల్లయ్య, రవికుమార్లు



**అక్షర విజేత ఖమ్మం : -** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెన్షనర్ల సంఘ సమావేశం బుధవారం జరిగింది. అధ్యక్షులుగా పరిశ పుల్లయ్య, సంయుక్త అధ్యక్షులుగా కనపర్తి వెంకటేశ్వర్లు, ఐవి భాస్కరాచారి, ఉపాధ్యక్షులుగా పెదమళ్ల సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, ఊడుగువెంకటేశ్వర్లు విమేరిఏసుపాదం, కృష్ణకుమారి, తాడి అంజలి, జి లక్ష్మిసుజాత,కెఅన్నమ్మ, ఆర్ వి లక్ష్మీనర్సమ్మ తదితరులు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, కోశాధికారిగా గుర్రాల శ్రీనివాసరావు లు ఎన్నికయ్యారు. మొత్తం 33 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య, రవికుమార్ లు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాట కార్యాచరణతో ముందుకు సాగనున్నట్లు తెలిపారు. పాలకులు పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నారని ఇందుకు వ్యతిరేకంగా రానున్న కాలంలో బహుముఖ పోరాటాలు నిర్వహిస్తామని పుల్లయ్య, రవికుమార్ లు తెలిపారు. ఎన్నికల అధికారిగా వి. రాంమనోహర్, తుమ్మా వీరయ్య లు వ్యవహరించగా రాష్ట్ర పరిశీలకులుగా జి. వీరస్వామి, కె. సుధీర్ బాబు లు హాజరయ్యారు.

# ఈస్ట్ మారేడ్పల్లి అంబేద్కర్ నగర్లో వర్షపు నీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొంటాం దీపిక



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఈస్ట్ మారేడ్పల్లి 150వ వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్లో జరుగుతున్న స్ట్రాం వాటర్ డ్రెయిన్ (వర్షపు నీటి కాలువ) పనులను స్థానిక కార్పొరేటర్ కొంటాం దీపిక పరిశీలించారు. వర్షాకాలంలో కాలువల మూలంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు వేగవంతంగా పనులు జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని స్వయంగా పరిశీలించి అధికారులను దశలవారీగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలువ పనులు నాణ్యత ప్రమాణాలతో జరగాలని కార్పొరేటర్ కొంటాం దీపిక స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పనులపై సంతోషం వ్యక్తం చేస్తూ, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్న కార్పొరేటర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటంపై బిజెపి కుట్ర

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేశ్




**అక్షర విజేతవనపర్తి ప్రతినిధి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, తిప్పి కొట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేశ్ పిలుపునిచ్చారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల, దొరలు భూస్వాముల పీడనం నుంచి ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సిపిఐ ఆధ్వర్యంలో జరిగింది అన్నారు. దొరల దౌర్జన్యం ఆగడాలకు వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ సిపిఐ లో చేరి ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. 3000 గ్రామాలను దొరల నుంచి విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు వీరులు అమరులయ్యారన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని, బిజెపి హిందూ- ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తోందన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించేందుకు ఆపసోపాలు పడుతుందన్నారు. ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,శ్రీరామ్, ఎర్ర కురుమయ్య,రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష,శ్రీదేవి, భూమిక,మహిళా నేతలు వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లి ముస్లిం బస్తీ సమస్యల పరిష్కారానికి పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్‌లోని ముస్లిం బస్తీ సనా మిల్క్ హౌస్ పక్కలైన్లో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్, తాగునీరు, ఎలక్ట్రిక్ పోల్స్ సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి, జిహెచ్ఎంసి ఏఈ ఆశ, సూపర్వైజర్లు రాజేష్, ప్రకాష్ లతో కలిసి ప్రజల సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజ్ లైన్లను వెంటనే శుభ్రం చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని స్పందించిన కార్పొరేటర్ చర్యపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, ఇలియాస్ భాయ్, వాజిద్ భాయ్, అజీమ్ మామ, మజీద్ భాయ్, అను బాయ్, మట్టి శ్రీనివాస్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి

ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి.




**అక్షరవిజేత:వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా, హక్కుల సాధనకై పోరాడాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఈరోజుఐలమ్మ 40వ వర్ధంతిని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి శ్వేతా నగర్ ఆఫీస్ లో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన పండించిన పంట ను అన్యాయంగా తరలించకపోతున్న విసునూరు దొర రామచంద్ర రెడ్డి పై తిరగబడి తరిమికొట్టిందన్నారు. తుపాకి ధరించి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దూకిందన్నారు. కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయలేదని ఆ పోరాట స్ఫూర్తిని మహిళలు పునికి పుచ్చుకోవాలి అన్నారు. ఇప్పటికీ మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు, వరకట్నం వేధింపులు ఆగటం లేదన్నారు. వ్యతిరేకంగా పోరాడాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష, భూమిక, వెంకటమ్మ, శ్రీదేవి, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు

# పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**అక్షర విజేత పటాన్చెరువు :** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణారెడ్డిపేట పశు వైద్యశాలకు నూతనంగా విచ్చేసిన పశు వైద్యశాల డాక్టర్ సత్యనారాయణ ను వివిధ గ్రామాల రైతులు కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పశు వైద్యశాల వెటర్నరీ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ నా వంతు బాధ్యతగా మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సంబంధించిన సమస్యలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పని చేస్తానని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతులు పి బాల గౌడ్,వెంకటేష్ నరసింహులు,రాజు,జితేందర్, రాజు యాదవ్,వెంకటేష్, నరేష్ యాదవ్,వివిధ గ్రామాల రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాముల నాయక్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ ఎన్. రాములు నాయక్ గత కొన్ని రోజుల క్రితం మరణించగా వారి సంతాప సభ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో డాక్టర్ రాములు నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారు దేవరకొండ ప్రాంతాన్ని చేసిన సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో బంధువులు స్నేహితులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది దేవరకొండ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తొలి భూ పోరాటానికి నాంది పలికినా ధైర్యశాలి

దొరల పాలనకు చరమగీతం పాడిన వీరవనిత చాకలి ఐలమ్మ.

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనితా తొలి భూ పోరాటానికి నాంది పలికినా ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె వీరత్వాన్ని ఆయన మననం చేసుకున్నారూలిబి అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ప్రథమరాలు అనీ ఆయన అన్నారు.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది అన్నారు.ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు నివాళులు అర్పించారు

# పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ



అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





**అక్షర విజేత ఖమ్మం :** పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ సంఘ నాయకులు తుపాకుల ఎల్లగౌండ స్వామి, నారాయణ వరపు శ్రీనివాసరావు, కొత్తగాండ్ల శ్రీలక్ష్మి, జక్కుల వెంకట రమణ, తంబారపు బ్రహ్మం, పరిగల కృష్ణవేణి, సటు వెంకటేశ్వర్లు, మాచర్ల యాలాద్రి నగేష్, మననం శివరామకృష్ణ, ఎం. వెంకటప్పయ్య, బి. బాలకృష్ణ, బి. కృష్ణ, జి. వీరయ్య, జి. శ్రీనివాస్, జి. యల్లేశ్వరరావు, పిండిప్రోలు రామ్మూర్తి, శివరామకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, పి. కృష్ణయ్య, మిట్టపల్లి శంకర్, గోనెల శివప్రసాద్, గోనెల రవిశంకర్, దాసరి నాగేశ్వరరావు, కె. గోవిందరావు, కె. కొండల రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దళిత విజయోత్సవ సభ







**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో దళిత విజయోత్సవ సభ నిర్వహించడం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాయడానికి ప్రధాన కారణం జిల్లా అని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాళ్ళ కష్టం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అనుభవిస్తున్నామని సందర్భంగా తెలియజేస్తున్నాను రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎస్సీ రిజర్వ్ చేయబడిన స్థానాల్లో మీరందరూ కష్టపడే గెలిచే విధంగా నేనెప్పుడూ మీ అందరికీ అండ దండలుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ వార్డ్ నెంబర్లు ను గెలిపించుకునే బాధ్యత దళితుల ముఖ్యంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రతి దళిత బిడ్డకు అనేక అవకాశాలు కల్పిస్తానని గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎస్సీలకు అండగా ఉండడానికి మళ్లీ ఎస్సీ ఎస్టీ సత్యాన్ని పునః ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కృష వాళ్ళని ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ ప్రాణం పోసుకుందని సందర్భంగా తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లాలో నికార్సైన కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేసినారు.. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దళిత విజయోత్సవ సభ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పరితపిస్తారని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతారని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను కాపాడుకునే బాధ్యత నాపై ఉన్నదని ఈ జిల్లా సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి జిల్లా మంత్రివర్గానికి జిల్లా నాయకత్వానికి తెలియపరచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నేను కూడా తీసుకుంటానని అదేవిధంగా ఈ జిల్లాలో దళిత సామాజిక వర్గానికి పెద్ద ఎత్తున నాయకత్వాన్ని తయారు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని దళితులు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగా ఉంటారని వారిని నాయకులకు తయారుచేసి ఈ రాష్ట్రానికి ప్రజాప్రతిని అందించడంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.. నేను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో 35 ఏళ్లుగా సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నాను అలాంటి నాయకుడు దగ్గర నేను పని చేయడం నాకు చాలా గర్వకారణంగా ఉందని గతంలో ఒకసారి బట్టి విక్రమార్క మనం ఎమ్మెల్యే అయిన మంత్రి అయిన ముఖ్యమంత్రి అయిన ప్రజల ఆగస్టు వరకు ప్రజా అభివృద్ధి మేరకు రాజకీయాలు చేయాలి తప్పితే వ్యక్తుల కోసం వ్యక్తి అభివృద్ధి కోసం పనిచేయకూడదు ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టసభల్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయని తెలుసుకొని చట్టసభల్లో చర్చించి న్యాయం జరిగే విధంగా విక్రమార్క గారి నాయకత్వం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సమావేశ అనంతరం మొట్ట మొదటిసారి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ను జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా లోని ఎస్ సి సెల్ మండల అద్యక్షులు,నాయకులు వారిని ఘనంగా సన్మానించినారు. అనంతరం రాయిబరేలిలో లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ పై బిజెపి గూండాల దాడిని ఖండిస్తూ పాత బస్టాండ్ ముందు మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ఈ కార్యక్రమంలో పాల్గొని మోడీ నిరంకుశ పాలనను బిజెపి గుండాల ఆగడాలను రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీచెన్నారావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం యడ్లపల్లి సంతోష్, జెర్రిపోతుల అంజనీ కుమార్, లింగాల రవికుమార్,బచ్చలకూరి నాగరాజు,కందుకూరి వెంకటనారాయణ, వేల్పుల మురళీ, పమ్మి అశోక్,చింతపల్లి రామయ్య, ఆరెంపుల రవి,లక్ష్మీనారాయణ , కాళంగి కనకరాజు, పేరం యశ్వంత్, బెజ్జం గంగాధర్, గజ్జి సూర్యనారాయణ జిల్లా లోని అన్ని మండలాల ఎస్ సి సెల్ అద్యక్షులు, జిల్లా ఎస్ సి సెల్ కార్యవర్గ సభ్యులు.

# రైతాంగ సాయుధ పోరాటం వారసులు కమ్యూనిస్టులే

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో( చాకలి) చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి వనపర్తి అంబేద్కర్ చౌక్ అమరవీరుల స్తూపం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్ సిపిఎం జెండాను ఆవిష్కరించారు సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల. వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర ఆచారి అధ్యక్షతన సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారసులు కమ్యూనిస్టులేలి అని ఆర్ఎస్ఎస్- బిజెపి హిందూ ముస్లిం కొట్లాటగా వక్రీకరించి చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు చరిత్ర కు వక్రభాష్యాలు చెప్పడం అబద్ధాలను ప్రచారం చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు చిట్యాల ఐలమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని ఆమె నిజాం రాజు పరిపాలనలో విసునూరు దేశముకు రామచంద్ర రెడ్డి హిందూ భూస్వానికి వ్యతిరేకంగా తన భూమి రక్షణ కోసం సమరశీలంగా పోరాడారని కొనియాడారు. కొండలరావు దగ్గర భూమి కవులకు తీసుకొని భూమి సాగు చేసుకుంటున్నా ఐలమ్మ భూమిపై విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి భూస్వామి కి కన్ను పడింది. దేశముకు రామచంద్ర రెడ్డి గూండాలను పంపి ఆమె పొలంలో పంటను కోసుకుపోవడానికి ప్రయత్నించగా కమ్యూనిస్టు నాయకుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో తిరుగుబాటు చేసి గుండాలను తరిమికొట్టి, ఐలమ్మ పంటను కోసి నూర్పిడి చేసి ఐలమ్మ ఇంట్లో వేశారు. అదే రాత్రి ధాన్యాన్ని తీసుకుపోవడానికి గుండాలను పంపారు. ఐలమ్మ ఇంటి పైకి వచ్చిన అట్టి గుండాలను కమ్యూనిస్టులు వారిపై దాడి చేసి తరిమి కొట్టారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆయన సహచరులను పోలీసులు అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసి నోట్లో మూత్రం పోయడం జరిగింది. అనేక రకాల చిత్రహింసలకు గురిచేసిన పోరాటం ఆగలేదు. ఐలమ్మ భర్తను, కుమారులను జైలుకు పంపిన ఆమె పోరాటం ఉధృతంగా సాగించింది. తప్ప వెనక్కి పోలేదు. ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం హిందూ- ముస్లింల పోరాటం కాదు. ముస్లిం బందగి నీ ఆ కాలంలో పోరాటం చేస్తున్న అతన్ని చంపారు. సోయాబుల్లాఖాను రచయిత పైన దాడి చేసి అతన్ని చంపారు. హిందువులు - ముస్లింలు అనే తేడా లేకుండా భూస్వామ్య గుండాలు ,రాజు ప్రైవేటు సైన్యం రజాకార్లు నాలుగువేల మందిని హత్య గావించారు. 23 రకాల పన్నులు వేసి చిత్రహింసలకు గురి చేసేవారు. స్త్రీలను మానభంగాలు చేసేవారు. అనేక రకాల దోపిడీ కి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా నీ బాంచన్, నీ కాల్మొక్త అనేవాళ్ళు తుపాకులు పట్టి ముస్లిం నిజాం రాజు , రజాకార్లను హిందూ భూస్వాములు, దొరలను ఓడించారు. 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించారు. భూస్వాములను తరిమికొట్టారు. 10 లక్షల ఎకరాల భూములు పంచుకున్నారు. అంటరానితనాన్ని అంతం చేశారు. స్త్రీ- పురుష తేడా లేకుండా కలిసి జీవించారు. హిందూ- ముస్లిం తేడా లేకుండా ఉద్యమించారు. చిట్యాల ఐలమ్మ ఆశయాలు కొనసాగించడం అంటే భూ పోరాటాన్ని కొనసాగించాలి. దున్నేవానికి భూమి కోసం ఉద్యమించాలి .కుల అంతరాలకు వ్యతిరేకంగా, అంటరాని తనానికి వ్యతిరేకంగా, ఆర్ఎస్ఎస్- బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, హిందూ మతోన్మాదులకు, ముస్లిం మతోన్మాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. మతం పేరుతో వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించడానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే ఐలమ్మ కి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఏ. లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. రాజు, సిపిఎం సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు డి. కురుమయ్య, పట్టణ కమిటీ సభ్యులు జి. బాలస్వామి, గంధం మదన్, జి. గట్టయ్య , ఎ.రమేష్, బీసన్న నాయకులు జి .రాబర్ట్, నందిమల్ల రాములు, ఉమా ,సాయి లీల, ఎం. మన్యం, రత్నయ్య, జి. భాస్కర్, బి. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ





అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : ఈ నెల 19న రవీంద్రభారతిలో జరగనున్న దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం అల్వాల్‌లోని మహాబోధి పాఠశాలలో తెలంగాణ సంస్కృతి శాఖ చైర్పర్సన్ డాక్టర్ జి.వి. వెన్నెల గద్దర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. అలాగే ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో కూడా రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్టులు మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్కృతిక సారధి చైర్మన్ జి.వి. వెన్నెల గద్దర్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మహాసభలకు తాము తప్పకుండా హాజరవుతామని వెల్లడించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే ఈ 10వ మహాసభ రాష్ట్ర దళిత జర్నలిస్టులందరికీ ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 79 సంవత్సరాల వృద్ధులను అరుదైన శస్త్ర చికిత్స అందించి కాపాడిన యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 79 సంవత్సరాల వృద్ధురాలు మేదరపు జానికమ్మ శ్వాసకోశ వ్యాధి మరియు గుండె సంబంధిత సమస్యలు తీవ్రమైన పొడి దగ్గు , శరీర నొప్పులు , కరోనరీ ఆర్టరీ వ్యాధి , డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2 , రక్తపోటు మరియు బ్రోన్నియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో బాధపడుతు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ను సంప్రదించగా యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం అరుదైన శస్త్ర చికిత్స అందించింది విజయవంతంగా ఆమె ప్రాణాలు కాపాడమని బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ బి విశ్వేశ్వరన్ పేర్కొన్నారు . హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి పేషేంట్ పరిస్థితి క్లిష్టంగా ఉందని , అధిక రక్తపోటు , కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా మరియు హైపోకలేమియా సమస్యలు ఉన్నాయని , 2డి ఎకో, ఏ బి సి , సీటి థొరాక్స్ సహా అవసరమైన పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్ఫెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాలని అన్నారు . ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడిందని ఇందులో ఐ వి యాంటీబయాటిక్స్ , నెబ్యులైజేషన్ , నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్ , హైపర్ టెన్షన్ కోసం ఎన్ టి జీ ఇన్ఫ్యూషన్ , ఇన్సులిన్ ఇన్ఫ్యూషన్ మరియు పొటాషియం కరెక్షన్ ఉన్నాయి అని , పల్మనాలజీ , కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో , పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించారు . మరియు ప్రస్తుతం క్లినికల్గా స్థిరమైన , ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు . పేషేంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనదని . సకాలంలో చికిత్స అందించడం , అధునాతన పల్మనరీ కేర్ మరియు కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా , మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగాము . తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషేంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుందని అన్నారు . గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్ , సోమాజిగూడ మరియు మలక్పట్ , హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ . వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది . పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది . భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది . సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి బుధవారం సాయంత్రం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు, ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, ఉపాధి హామీ కూలీలచే పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగింపు, ఈజీఎస్ కాంపోనెంట్ మెటీరియల్ పనుల పురోగతిపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, ఏపీఓ లు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పై అంశాలలో ప్రగతి గురించి ఒక్కో మండలం వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని ఇందిరమ్మ కమిటీల ద్వారా కొత్త లబ్ధిదారులకు తెలియజేస్తూ, అందరూ మార్కింగ్ చేసుకుని నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. లబ్ధిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను వెంటనే గుర్తించి జాబితాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇటీవల భారీ వర్షాలకు ఇసుక మేటలు వేసిన ఆరు మండలాల్లోని పంట పొలాల్లో ఉపాధి హామీ కూలీలతో ఇసుక మేటలు తొలగింపజేయాలని అన్నారు. పనుల జాతరలో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరీ తెలిపిన మేజిక్ సోక్ పిట్లు, పశువుల కొట్టాలు, వర్మీ కంపోస్ట్ తదితర నిర్మాణ పనులను వెంటనే చేపట్టి, సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసేందుకు వీలుగా మరోసారి క్షేత్రస్థాయిలో కార్యాలయాల భవనాలను పరిశీలించి, సమగ్ర వివరాలతో నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి, డీపీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జె.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకి విముక్తి కోసం విరోచిత పోరాటం చేసినచాకలి ఐలమ్మ నివాళులర్పించిన

## శదత్తు నాయక్ ఏఐటీయుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**అక్షరవిజేత మహేశ్వరం :** నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని చాకలి ఐలమ్మ తెగువను నేటి ప్రజలు కార్యకర్తలు గుర్తుచేసుకొని ప్రజా ఉద్యమాలలో పాలు పంచుకుంటున్నారని దత్తు నాయక్ అన్నారు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బి.దత్తు నాయక్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఒక సామాజిక వర్గానికి సంబంధించిన నాయకురాలు కాదు అని అన్ని వర్గాలకు సంబంధించిన నాయకురాలు అని ఆయన గుర్తు చేశారు,చాకలి ఐలమ్మ పోరాటం ఆనాడు ఆమె చేసిన త్యాగం భారతదేశానికే గర్వకారణమని ఎన్నో పోరాటాలకు ఆమె పోరాటం ఆదర్శంగా నిలిచిందని ఆయన కొనియాడారు. నిజాం ప్రభుత్వనిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువుల దుర్మార్గాలకు ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటి తరానికి తెలియదని ఆనాడు కమ్యూనిస్టులు పోరాడిన తీరు తెగువ నేటి సమాజానికి తెలియజేసే విధంగా కమ్యూనిస్టులు ప్రచారం నిర్వహించాలని ఆయన తెలిపారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాన్ని మతానికి కులానికి అంటగట్టే ఆ చరిత్రను వక్రీకరించడానికి బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని సాయుధ పోరాటానికి సంబంధమే లేని నాయకులు నేడు తెలంగాణ వీలీనం గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, మునగపాటి నవీన్ అంబయ్య నందం కాకి ఈశ్వర్ కుమార్ సురేష్ కృష్ణ రాజు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు,

# జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ గా ఎన్నికైన తుమ్మలూరు పాఠశాల ఉపాధ్యాయురాలు









**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకి విద్య బుద్దులు అందిస్తూ, విద్యార్థులని ఉన్నత స్థానాలకి ఎదిగేలా కృషి చేస్తూ.. నేటి బాలలే రేపటి పౌరులుగా వారి ఎదుగుదలకోసం కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయురాలు జ్యోష్ణ, జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ గా ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యప్రమాణాలని పెంచుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యని పెంచడం కోసం కృషి చేస్తున్న గ్రామ పూర్వ విద్యార్థులకి సపోర్టుగా నిలుస్తూ, మన ఊరు -మన బడి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల తల్లితండ్రులకి అవగాహన కల్పిస్తూ, ప్రతి విద్యార్థిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రయివేట్ పాఠశాలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలని తయ్యారు చేస్తూ, అన్ని రకాల మౌలిక సదుపాయాలని, విద్య సమాగ్రిని సమకుర్చుకుంటున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్,తో పాటు, విద్యార్థుల ఎదుగుదల కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోష్ణ నేడు జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి గారు, సహచర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలి కి అభినందనలు తెలిపారు.

# ఏకలవ్య నగర్ లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన చామకూరి వెంకటనారాయణ



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ లోని ఏకలవ్య నగర్ నందు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వార్డు ఆఫీసర్ అనురాధ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కంపసాటి వెంకన్న, కన్నెబోయిన ముత్తయ్య, రంగయ్య, సహదేవ్, అజయ్, గణేష్, లక్కీ, తిరుపతిరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధపోరాట చరిత్రలో తన పేరును లికించుకున్న వీరమాత చాకలి ఐలమ్మ....



**అక్షరవిజేత మామడ :** చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మామడ మండల రజక సంఘం అధ్యక్షుడు ఏటి రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని రజక కులస్థుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కూడా ఘనం గా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఇందులో మాజీ సర్పంచ్ బాపయ్య, నాయకులు సహదేవ్, సుధాకర్, రాజేశ్వర్, సురేందర్, మల్లయ్య ఉన్నారు.

# కుక్కను చంపిన గుర్తు తెలియని జంతువు

## చిరుతపులి అని వదంతులు

## చిరుత కాదు హైనా అని ఫారెస్ట్ అధికారుల నిర్ధారణ







**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్ర శివారులోని వ్యవసాయ మార్కెట్లో గిడ్డంగి భవనం వద్ద అర్ధరాత్రి కుక్కపై గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపింది బుధవారం ఉదయం అటుగా వెళ్లిన హమాలీలు కుక్క మృతదేహాన్ని చూసి భయభ్రాంతులకు గురై చిరుత దాడి చేసిందేమోనని వదంతులు సోషల్ మీడియాలో పలు టీవీ ఛానల్ లో వ్యాపించడంతో గందరగోళం నెలకొంది,స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులకు సంఘటనా స్థలానికి చేరుకొని దాడి చేసిన జంతువు యొక్క ఆనవాళ్లను సేకరించి పరీక్షించి చిరుత కాదని హైనా అని నిర్ధారించారు. మార్కెట్ యార్డ్ భద్రత పై అనుమానాలు ఈ సంఘటనతో మార్కెట్ యార్డ్ యొక్క భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి,గిడ్డంగి భవనంలో సెక్యూరిటీ గార్డు లేకపోవడం సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయకపోవడంతో హమాలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గోదాంలో పరికరాలు,కార్యకలాపాలపై నిఘా లేకపోవడం అనూహ్య సంఘటనలు జరిగేతే ఎలా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా యువ నాయకులు జెర్కోని రాజు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** చనిపోయిన జంగిలి అరుణ్ కుమార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు జెర్కోని రాజు ఆర్థిక సహాయం అందించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పహడ్ గ్రామ వాస్తవ్యులు జంగిలి అరుణ్ కుమార్ అకాల మరణం తనని ఎంతో కలిచివేసిందని వారి కుటుంబానికి, వారి పిల్లలకు చదువుల నిమిత్తం బుధవారం 30,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణ్ కుమార్ పిల్లల పై చదువులకు మునుముందు ఎలాంటి సహాయానికి వెనుకాడనని వారికి హామీ ఇస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్, గ్రామ పెద్దలు నిట్టు వీరయ్య, జలందర్ గౌడ్, యువ నాయకులు నూకల అశోక్, శంకరయ్య, యాదయ్య, జంగిలి శివ కుమార్, జలందర్ నాయక్, చెనమోని శివ, కిషోర్, శ్రవణ్, సాయి, సన్నీ, నాని, అజేయ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా బస్తాల పంపిణీ






**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం మానాల రైతు వేదిక ప్రాంగణంలో బుధవారం వ్యవసాయ మంత్రి ఆదేశాల మేరకు రైతులకు 240 యూరియా పంపిణీ చేశారు. తక్కలపెల్లి ఫ్యాక్స్ కు తకల్లికి 340 యూరియా సంచులు,మల్యాల ఫ్యాక్స్ కు 340 యూరియా సంచులు రాగా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తక్కల్లపెల్లి పాక్స్ చైర్మన్,తొట్ల చంద్రశేఖర్,ఏవో కే.చంద్ర దీపక్,పాక్స్ డైరెక్టర్లు సుల్తాన్ లచ్చయ్య,రంగు రాజవ్వ,తిరుపతి,బల్మూరి భాస్కరరావు,ఏఈఓ మంజుల,సీఈవో మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరతకు భారతీయ జనతా పార్టీయే కారణం

## రాష్ట్రాలకు సరిపడా యూరియా కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

## చక్రంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రైతులకు యూరియా సరఫరా చేయకపోవడంలో భారతీయ జనతా పార్టీయే కారణమని రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది అని చక్రం పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి ఆరోపించారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు ఉన్నందున రేవంత్ రెడ్డి పై కక్షగట్టి సక్రమంగా చదవడం చేయకుండా రైతులను అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పేరు బద్నాం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భారతదేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా యూరియా కొలత లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు ఏర్పడుతుందని ఆయన ప్రశ్నించారు. రైతులపై నిజమైన ప్రేమ ఉంటే రైతులకు సరిపడా యూరియా డిఎపి వంటి రసాయన ఎరువులు వెంటనే సరఫరా చేయాలని ఆయన సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# జిల్లా కోర్టు ఎదుట ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేత



**అక్షర విజేత ఖమ్మం లీగల్ :** ఖమ్మం జిల్లా కోర్టు ముందు ప్రధాన రహదారిపై ప్రతిరోజూ వాహన రద్దీ అధికంగా ఉంటుంది. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వలన న్యాయవాదులు, కక్షిదారులు,కోర్టు సిబ్బంది, అలాగే సాధారణ ప్రజలు రహదారి దాటేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలు, వృద్ధులు, వికలాంగులు వంటి వారు ప్రత్యేకించి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది కోర్టు సందర్శకుల భద్రత పరిరక్షణ దృష్ట్యా, ఖమ్మం జిల్లా కోర్టు ఎదుట అత్యవసరంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె వి చంద్రశేఖర్ రావుకు వినతి పత్రం సమర్పించి న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా పోలీస్ కమిషనర్ కు సిఫారసు చేయాలని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి కోరడం జరిగింది వీరితోపాటు కార్యక్రమంలో సింగం జనార్దన్ టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

### విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రేగుళ్ల సతీష్ రెడ్డిలి




**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రామండలం కాపురం మున్సిపాలిటీ పరిధిలో ఈసీఐఎల్ చౌరస్తాలోని చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ళ సతీష్ రెడ్డి తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు అంటూ సతీష్ రెడ్డి నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గిల్బర్ట్,నాగునూరి మహేష్, నిర్వహణ కమిటీ సభ్యులు అశోక్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం అమీర్‌పెట్ మహేశ్వరం గ్రామం లో తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి.మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనీత. చాకలి ఐలమ్మ,వర్ధంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు అర్పించిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్యమహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుల్లూరి రాజు,అమీర్‌పేట్ గ్రామ పెద్దలు. అమీర్పేట్ గ్రామ మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్ , అమీర్‌పేట్ గ్రామ మాజీ,ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ బస్వా యాదయ్య,చెనయ్య,సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి యాదయ్య, మాజీ వాడు సభ్యులు బసవ యాదయ్య, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, అమీర్పేట్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నిగోలా బాలరాజ్, అమీర్‌పేట్ గ్రామ మాజీ 6వ వార్డు మెంబర్ సభ్యులు బ్యాగరి రాజు, వివిధ కుల సంఘాల పెద్దలు, రజక సంఘం అధ్యక్షులు చాకలి చెన్నయ్య, చాకలి సత్తయ్య, చాకలి రామచంద్రి, చాకలి బిక్షపతి, చాకలి శ్రీను, చాకలి మహేష్, చాకలి రవి, చాకలి అనిల్ కుమార్, చాకలి బాలకృష్ణ రజకులు చాకలి సామయ్య చాకలి జంగయ్య,చాకలి ప్రభు చాకలి మహేష్ చాకలి అంజయ్య, ఈ యొక్క కార్యక్రమంలో తదిరులు పాల్గొన్నారు,

## తెలంగాణ తోలి భూ.. పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఘన నివాళి



**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ బీఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో తెలంగాణ తోలి ఉద్యమకారులు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన ధీరవనిత,చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళుల ఈ కార్యక్రమంలో పాల్గొన్న - బీ ఆర్ ఎస్వీ నాయకులు పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు, రజక నర్సింలు, పటేల్ చంద్రకాంత్ రెడ్డి, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ నివాళులు




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా ములుగు మండల రజక సంఘం ఉప అధ్యక్షులు చీరాల రాజు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ములుగు మండల శ్రీరాంపూర్ గ్రామం లో వీరనారి ధైర్య శాలి తెలంగాణ సాయుధ పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ కొమ్ము నవీన్ కుమార్,శ్రీరాంపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ దాసరి స్రవంతి కన కేష్, చీరాల సత్య, చీరాల ఆంజనేయులు, గణేష్, అనీల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా గ్రామ పరిపాలనా అధికారుల కౌన్సిలింగ్











జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ లు

పోస్టింగ్ ల నిమిత్తం గ్రామ పరిపాలనా అధికారులకు చేపట్టిన కౌన్సిలింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**అక్షర విజేత ఖమ్మం :** పైరవీలకు, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో గ్రామ పరిపాలనా అధికారులకు కౌన్సిలింగ్ చేపట్టి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన కౌన్సెలింగ్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని అన్నారు. జిల్లాలోని 299 క్లస్టర్లలో గ్రామ పరిపాలనా అధికారుల నియామకానికి కౌన్సిలింగ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో పరీక్ష ద్వారా 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు పోస్టింగులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి లో, గ్రామాల సందర్శన సందర్భంగా ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వస్తున్నాయని, వీటిని పరిష్కరించే బాధ్యత మనపై ఉందన్నారు. భూ భారతి చట్టం పటిష్ట అమలుకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, జిల్లా యంత్రాంగం నుండి సహకారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సర్వీస్ రూల్స్ నోటిపై చేస్తుందని, ప్రమోషన్లు, అన్ని ఫలాలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, మంచిగా పనిచేస్తున్న వారిని ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతికి ఘనంగా నివాళు లర్పించిన కార్పొరేటర్ బన్నాల

### చాకలి ఐలమ్మ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి కార్పొరేటర్ బన్నాల..



**అక్షర విజేత,ఉప్పల్ చిలకనగర్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం చిల్కనగర్ డివిజన్ పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట వీరవాణిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం సాయుధ పోరాటంలో తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) తెలంగాణ అస్తిత్వానికి ప్రతిక తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనమని అన్నారు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కొండల్ రెడ్డి,జగన్, ముద్దం శ్రీనివాస్, అబ్బో బాయ్ , కోలూరిశ్యామ్,సదానంద్,లింగం,రాకేష్, రాజు,ప్రసాద్,కృష్ణ,మల్లేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**క్షరవిజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ,వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన,మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యే మాట్లాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ,తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనం. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తినారని.చాకలి ఐలమ్మ, పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే గత కేసీఆర్,ప్రభుత్వంలో చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని అన్నారు.కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కాలనీలో సీసీ రోడ్ లు ఏర్పాటు చేయాలి

### రూ.5 కోట్లు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు కు ప్రతిపాదనలు

### ప్రెస్ అకాడమీ చైర్మన్ కు మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి విజ్ఞప్తి




**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రభుత్వ ప్రత్యేక నిధులతో మెదక్ పిల్లికోటాల్ జర్నలిస్టుల కాలనీలో సిసి రోడ్లను రూ.5 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి మెదక్ మాజీ శాసనసభ్యులు శశిధర్ రెడ్డి విజ్ఞాపన పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కాలనీలో దయనీయమైన పరిస్థితుల్లో చెట్ల పొదలు నిండి ఉండి, కనీసం రోడ్లు సైతం లేవని తక్షణమే అధికారులతో అంచనాలను తయారు చేయించి ముఖ్యమంత్రి ప్రభుత్వంతో ప్రత్యేకంగా మాట్లాడి రోడ్లు కనీస మౌలిక వసతి సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి తెలిపారు.

## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన నాయకులు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత, మహిళ చైతన్యానికి ప్రతీక ఆమె అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కొరకు చేరిసిన పోరాటం మరువలేనిదని, ప్రతి ఒక్కరూ ఆమె అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, యువజన నాయకులు భాస్కర్ రెడ్డి, సాయిని బస్వరాజ్, కొంద్ర బాలకృష్ణ, నాగేష్, రాజు, కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో అధికారులకు తప్పని తిప్పలు

### ముదిమాణిక్యం రైతు వేదికలో యూరియా కోసం రైతుల ఆందోళన







**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో రోజులు గడుస్తున్నప్పటికీ కూడా రైతులకు యూరియా పంపిణీ లో ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. రోజుల తరబడి రైతులు సొసైటీ సెంటర్ ల చుట్టూ, రైతు వేదికల వద్దకు వస్తున్నప్పటికీ తమకు యూరియా టోకెన్లు ఇవ్వడం లేదని మొరపెట్టుకున్నారు.కొందరు యూరియా బస్తాలు తీసుకొని, మళ్ళీ టోకెన్లు కావలని వస్తున్నట్టు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా ఎప్పుడు ఎక్కడ ఇస్తున్నారో వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం అందించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముదిమాణిక్యం రైతు వేదికలో వ్యవసాయ అధికారి రమ్యశ్రీ అందుబాటులో ఉండి రైతులకు యూరియా టోకెన్లు పంపిణీ చేసే క్రమంలో రైతులకు మధ్య కొంత తోపులాట జరిగింది. ఉదయం నుండి మేము ఎండలో లైన్లో ఉన్న తమకు ఇవ్వకుండా ఇప్పుడు వచ్చిన వాళ్లకు వచ్చిన వాళ్లకు ఇస్తున్నట్లు దుయ్యబట్టారు.అనంతరం పోలీసు సిబ్బంది వచ్చి అందుబాటులో ఉన్న టోకెన్లు రైతులకు పంపిణీ చేశారు. రైతు వేదిక లో ముదిమాణిక్యం,రామంచ, ముల్కనూర్ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో వచ్చారు. కాసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 69వ ఎస్ జి ఎస్ మండల స్థాయి క్రీడలు విజయవంతం







**అక్షర విజేత, గణపురం :** గణపురంమండల కేంద్రంలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడాలు విజయవంతంగా ముగిసాయి . గణపురం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ క్రీడల్లో మండల కేంద్రం నుండి12 జట్లు 400 మంది క్రీడాకారులు పాల్గొని కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రీడల్లో తమ ఉత్తమ ప్రదర్శన కనబరిచి జోనల్ జరిగే క్రీడలకు ఎంపికయ్యారు. ఈ మండల స్థాయి క్రీడల సందర్భంగా క్రీడాకారులకు భోజన సౌకర్యం అదేవిధంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచి గెలుపొందిన జట్లకు షీల్డ్ ను బహూకరించడం జరిగింది. ఈ ఎస్ జి ఎఫ్ క్రీడలకు దాతలు ఊరుగొండ ఉప్పలయ్య మండల విద్యాధికారి మండల కన్వీనర్, ఎల్ ఎం ఎల్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి క్రీడాకారులకు జిల్లా క్రీడ యువజనఅధికారి చిర్ర రఘు చేతుల మీదుగాఅందజేశారు. ఈ క్రీడలు విజయవంతం కావడానికి కృషిచేసిన జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ,వ్యాయామ ఉపాధ్యాయులకు, ఎస్ జి ఎఫ్ ఆర్గనైజర్ కోసరి సరిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాల క్రీడాకారులు, రాజకీయ నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు




**అక్షరవిజేత, పాపన్నపేట :** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఉపయోగపడుతుందని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పాపన్నపేట మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాలక్ష్మి- షాది ముబారక్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి 66 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ 66 చెక్కులు ద్వారా రూ. 66,07,656 లబ్ధి చేకూరిందని అన్నారు. మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఈ పథకం కింద అర్హత కలిగిన లబ్ధిదారులకు వారి వివాహం సమయంలో ఒకేసారి రూ100,116 ఆర్థిక సహాయం లభిస్తుందని, వివాహ సంబంధిత ఖర్చులను భరించటానికి మరియు ఆర్థిక భారం లేకుండా వివాహ వేడుకను నిర్వహించడంలో కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి ఈ సహాయం అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో విష్ణువర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరాఠా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్దాం..





**భావి తరాల కోసం కలిసి నడుద్దాం..**

**రాజ్యాధికారం వస్తేనే జాతి అభివృద్ధి..**

**స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు జనాభా ప్రకారం సీట్లు ఇవ్వాలి...**

**ముదిరాజుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..**

**మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కృషి..**

**మన ఓట్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..**

**డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి : నీలం మధు ముదిరాజ్..**

**ఉమ్మడి కరీంనగర్ లో టిఎంపిఎస్ బహిరంగ సభ...**

**వేలాదిగా హాజరైన జనం.. భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం..**

**అక్షర విజేత పటాన్చెరువు :** అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (%ుపీూా%) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు%ుపీూా% పని చేస్తుందని అన్నారు, ఉద్యమాలకు పురిటిల్లైన కరీంనగర్ లో %ుపీూా% వారు బహిరంగ సభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ముదిరాజుల దీర్ఘ కాలిక డిమాండ్లైన బి సి డి నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియతో పాటు ముదిరాజ్ జాతి బిడ్డలను రాజకీయంగా చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా టిఎంపిఎస్ పనిచేయడం అభినందనీయమన్నారు. మన భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే మనమంతా ఏకమవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ముదిరాజ్ జాతి మనగడం కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే అన్ని సంఘాలు రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మేధావులు మిగిలిన సబ్బండ కులాల మద్దతు తీసుకుని అన్ని వర్గాలను కలుపుకొని రాజకీయంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరాఠా ఉద్యమ స్ఫూర్తితో సౌత్ ఇండియాలోని మత్స్యకారులంతా ఏకమై ఉద్యమిస్తే మన జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని అన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మన జాతి బిడ్డలకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా ముందుండి అందించడానికి తను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో %ుపీూా% రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మత్స్య సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనంచుల మహేందర్, కొలిపాక శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషబోయిన శేఖర్,కీసర సంపత్,జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ కుమారస్వామి, సిరిసిల్ల అధ్యక్షులు చుక్కల రాము, సిద్దిపేట అధ్యక్షులు చెందు శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి జోగిని రవి, ఉపాధ్యక్షులు అట్టెం రమేష్, అశోక్, బోయిన దేవరాజు, కార్యదర్శి రవి, ప్రవీణ్, నరసింహులు, పండుగ స్వామి, వేలాదిగా పాల్గొన్న మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు..

# ఇదేమి "ఆదర్శం,స్కావెంజర్ల జీతాల్లో "స్కాం"

**నిధుల "గోల్ మాల్" అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" నిధుల మళ్లింపు**

**నిరక్షరాస్యులైన స్కావెంజర్లకు పూర్తి జీతం ఇవ్వకుండా అన్యాయం**




**అక్షర విజేత మహేశ్వరం :** అమాయకులను మోసం చేసి వారి నెల నెల జీతాల్లో కోత గత సంవత్సరం ఆగస్టు నుండి ఈ సంవత్సరం ఏప్రిల్ నెల వరకు నెలకు 6 వేల చొప్పున 8 నెలల పాటు స్కావెంజర్ల శ్రమ దోపిడీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరంలో 27.8.2024 రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు మరియు వాటి యొక్క విధులు, సంబంధించిన నిధుల గురించి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఉత్తర్వులకు సంబంధించిన లెటర్ నంబర్ 2375777/%ూ(ఐవీఖీ%)/2024. ఇట్టి ఉత్తర్వుల ప్రకారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,స్థానిక గ్రామ పంచాయతీలోని మహిళా సంఘ అధ్యక్షురాలు మరియు ప్రతి తరగతి నుండి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారు. కమిటీ యొక్క విధులు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన మరియు నిర్వహణ విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు పుస్తకాలు మధ్యాహ్నం భోజనం వంటివి సమకూర్చడం పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడానికి చర్యలు తీసుకోవడంపాఠశాల అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం పాఠశాల అభివృద్ధికి సంబంధించిన నిధుల నిర్వహణ మరియు పర్యవేక్షణ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి వచ్చే నిధులు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు,మైనర్ రిపేరింగ్లకు, అవసరమైన సామగ్రి కొనుగోలుకు మరియు పాఠశాల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేకంగా నిధులు విడుదల చేయబడతాయి. ఇట్టి నిధులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానం మేరకు వివిధ పనులకు సంబంధించి కేటాయించిన బడ్జెట్ కు అనుగుణంగా ఖర్చు చేస్తారు పాఠశాలలో పరిసరాలను శుభ్రపరచడం టాయిలెట్స్ క్లీన్ చేయడం మరియు మొక్కలకు నీళ్లు పోయడం లాంటి పనులకు సహాయకులను లేదా స్కావెంజర్లను నియమిస్తారు. స్కావెంజర్ల జీతాలు ఆ పాఠశాలలో పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యకనుగుణంగా నిధులు కేటాయిస్తారు. వీరికి సంబంధించి నెల నెల వచ్చే నిధులు కేవలం వీరి జీతాలకే కేటాయించాలి మరియు ఇతర అవసరాలకు వాడటం నిబంధనలకు విరుద్ధంపాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం జీతాల కోసం నెల నెల నిధులు క్రింది విధంగా కేటాయించబడతాయి విద్యార్థులు 1 నుండి 30 ఉంటే 3000 రూపాయలు విద్యార్థులు 31 నుండి 100 ఉంటే 6000 రూపాయలు విద్యార్థులు 101 నుండి 250 ఉంటే 8000 రూపాయలు విద్యార్థులు 251 నుండి 500 ఉంటే 12000 రూపాయలు విద్యార్థులు 501 నుండి 750 ఉంటే 15000 రూపాయలు విద్యార్థులు 750 పైగా ఉంటే 20000 రూపాయలు మహేశ్వరం మోడల్ స్కూల్ లో ప్రస్తుతం 825 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా స్కావెంజర్ల జీతాల కోసం గత సంవత్సరం ఆగస్టు నెల నుండి నెలకు 20 వేల చొప్పున ప్రభుత్వం నుండి విడుదలవుతున్నాయి. కానీ మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇ.గోపి కేవలం ఇద్దరు వ్యక్తులని స్కావెంజర్లుగా నియమించి వారికి గత సంవత్సరం ఆగస్టు నెల నుంచి ఒక్కొక్కరికి నెలకు 7000 చొప్పున జీతం ఇస్తూ నిబంధనలకు విరుద్ధంగా ప్రతినెల 6000 రూపాయలు పక్కదారి పట్టిస్తున్నాడు. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పుడు దానికి అనుగుణంగా నియమించి అట్టి 20 వేల రూపాయలను కేవలం జీతాలకు మాత్రమే ఇవ్వాల్సింది పోయి అట్టి చిరుద్యోగులను శ్రమదోపిడి చేస్తూ వారికి జీతం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు పాఠశాల ప్రాంగణం పెద్దగా ఉండడం విద్యార్థులు ఎక్కువగా ఉండడం,టాయిలెట్స్ ల శుభ్రత కష్టంగా ఉండడం వలన ఇప్పటివరకు లక్ష్మయ్య, మల్లీశ్వరి మరియు మరో ఇద్దరు మహిళలు మొత్తం నలుగురు వ్యక్తులు నెలకు 7000 జీతం సరిపోదని మధ్యలోనే పని మానేశారు.పని మానేసిన వ్యక్తులను విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి, గత రెండు నెలల నుంచి మాత్రం రజిత,లావణ్య అనే ఇద్దరు స్కావెంజర్లకు నెలకు పదివేల రూపాయల చొప్పున జీతం చెల్లిస్తున్నాడు. కావున గత పది నెలల నుంచి స్కావెంజర్ల జీతాలను ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా వారికి ఇవ్వకుండా పక్కదారి పట్టించినాడు.

# ప్రభుత్వ ఆదాయాన్ని భారీ గండి కొట్టిన రైస్ మిల్లర్



**వడ్లు పక్కదారి రూ. 6కోట్ల 38లక్షల ధాన్యం మాయం**

**ఫోర్జరీ సంతకంతో రైస్ మిల్ యజమానికి టోకరా**

**బాధితుడి ఫిర్యాదుతో నిందితులపై కేసు**

**ఇద్దరిని రిమాండుకు తరలించిన పోలీసులు**




**అక్షర విజేత, తాండూర్ :** ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టిన రైస్ మిల్లర్ ప్రభుత్వానికి దక్కాల్సిన వడ్లను ఇద్దరు వ్యక్తులు బ్లాక్ మార్కెట్కు తరలించి కోట్ల రూపాయిలు కాజేశారు. రైస్ మిల్ యజమానికి నోటీసులు రావడంతో బాగోతం వెలుగులోకి వచ్చింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను రిమాండుకు తరలించారు. బుధవారం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఓ ప్రకటనలో కేసు వివరాలను వెల్లడించారు. తాండూరుకు చెందిన రవీందర్ గౌడ్ అనే వ్యక్తి యాలాల మండలం చెన్నారం గ్రామ పరిధి సర్వేనెంబర్ 81/1లో కృష్ణసాయి రైస్ మిల్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేశారు. అయితే రైస్ మిల్ నడపడంలో అనుభవం లేని రవీందర్ గౌడ్ 2022 సంవత్సరంలో తాండూరుకు చెందిన అవిటి సంతోష్ కుమార్, చల్లా వెంకటేష్‌తో పాటు సంతోష్ కుమార్ భార్య శ్వేతతో కలిసి రైస్ మిల్ లీజుకు తీసుకున్నారు. అప్పటి నుంచి వారే రైస్ మిల్ నడిపిస్తున్నారు. అయితే 2022-23 యేడాదిలో రబీ, ఖరీఫ్ సీజనకు సంబంధించి 142 క్వింటాళ్ల వడ్లు, 2023-24 యేడాదిలో రబీ, ఖరీఫ్ సీజన్లకు సంబంధించి 17,265 ధాన్యం మొత్తం 17,408 క్వింటాళ్ల ప్రభుత్వ వడ్లను పక్కదారి పట్టించారు. పక్కదారి పట్టించిన ధాన్యంతో సొమ్ము చేసుకున్నారు. రైస్ మిల్లో జరిగిన కార్యకలాపాల విషయంలో రూ. 6 కోట్ల 38 లక్షల 51 వేల డిమాండ్ నోటీసును సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్ యజమానికి పంపించారు. దీంతో రవీందర్ గౌడ్ సంతోష్ కుమార్, చల్లా వెంకటేశంలను నిలదీశారు. ఇందుకు వారు తప్పును అంగీకరించి రూ. 5కోట్ల 10లక్షలు చెల్లిస్తామని ఒప్పుకున్నారు. ఇందుకోసం సంతోష్ కుమార్ తన పేరుతో పాటు ఆయన భార్య పేరు శ్వేత పేరుతో, చల్లా వెంకటేశం పేరుతో మూడు చెక్కులు రవీందర్ గౌడ్ కు ఇచ్చారు. ఈ చెక్కులను హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులో వేయగా చెక్కులు బౌన్స్ అయ్యాయి. సంతోష్ కుమార్ అతని భార్య పేరుతో ఇచ్చిన చెక్కును ఫోర్జరీ చేసి అందించినట్లు గుర్తించారు. రవీందర్ గౌడ్ ను మోసం చేస్తున్నారని గమనించి యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితులు అయిన సంతోష్ కుమార్, చల్లా వెంకటేష్ లపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి వెల్లడించారు.

# చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**అక్షర విజేత పటాన్చెరువు :** వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి అమీన్పూర్ సిపిఎం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందనిఆమె ధైర్యం ఈ తరానికి ఎంతో స్ఫూర్తి అని కావున ఆమె ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, నరసింహారెడ్డి, జార్జ్, శ్రీనివాస్ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు ఉత్పతుల పై యువతులకు మహిళలకు శిక్షణ



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం యన్. సుగంధి గృహ విజ్ఞాన శాస్త్రవే త్త ప్రారంభించారు. ఈ శిక్షణ కేవీకే ఇంచార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేట్ డి. నరేష్ మహిళలను, యువతులను ఉద్దేశించి చిరుధాన్యాల వలన కలిగే లాభాలు, చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ చేసుకొని మార్కెటింగ్ చేపట్టడం ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలియజేశారు. అనంతరం యన్ సుగంధి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటి పోషకవిలువలు, వాటితో వివిదరకలవిలువాదరిత ఉత్పత్తులు అయిన బిస్కెట్స్, కేక్, లడ్డు, మురుకులు మొదలైన వాటి తయారీ విధానాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, సీ.హెచ్. నరేష్, డి. ఆదర్శ్ , పి. అక్షిత్ మరియు గరిడేపల్లి, సూర్యాపేటకు చెందిన 42 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం కుందూరు పల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శెట్టి మధు ప్రమాదవశాత్తు చనిపోగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారి ఇంటికి చేరుకొని శెట్టి మధు మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం గొల్లపల్లి గ్రామానికి చెందిన గుండా సుమన్ తండ్రి బుచ్చి రాములు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఈకార్యక్రమంలో గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మి నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు తోట మానస-శ్రీనివాస్, పెంచాల రవీందర్, చింటూ హాఫిజ్ వాజిత్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్లుగా చీకటిలో మునిగిపోయిన ప్రకాష్ నగర్ బ్రిడ్జి చివరికి వెలుగులు నిండింది

**యర్రగర్ల హనుమంతరావు మార్కెట్ కమిటీ చైర్మన్.**



**అక్షర విజేత ఖమ్మం:-** దశాబ్దం పాటు ఎవరూ పట్టించుకోని ఈ సమస్యను కేవలం 20 రోజుల్లో పరిష్కరించి ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా చేసిన డాక్టర్ తుమ్మల యుగంధర్ కి మా హృదయపూర్వక ధన్యవాదాలు. బ్రిడ్జి మీద లైట్లు వెలిగిన క్షణం నుండి స్థానికుల హర్షం వ్యక్తమవుతోంది. "మేము ఎన్నోసార్లు కోరుకున్న పని, నేడు యుగంధర్ ప్రయత్నంతో నెరవేరింది. ఆయనలాంటి నాయకుడే ప్రజల నిజమైన ఆదరణ" అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత కోసం ఎప్పుడూ ముందుండే యుగంధర్ సేవలు చిరస్మరణీయాలు.

# బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**ఈనెల 15వ తేదీ వరకు గడువు: ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్**

**ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోగలరు**

**అందుబాటులో ఎం ఏ పొలిటికల్ సైన్స్, ఎం ఏ ఇంగ్లీష్ ఎంకాం కోర్సులు**

**సిపి గెట్-2025లో ఉత్తీర్ణులైన మరియు ఉత్తీర్ణులు కానీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అవకాశం**



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఈ నెల 15వ తేదీలోపు చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ , ఎం ఏ ఇంగ్లీష్, ఎంకాం కోర్సులను సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి కాను టీజీ సిపి గెట్-2025 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18, 19, 20వ తేదీల్లో వెబ్ ఆప్షన్స్ ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం మొదటి ప్రాధాన్యత గా ఆప్షన్ పెట్టుకోవాలని వివరించారు. గత సంవత్సరం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959269975 లో సంప్రదించాలని కోరారు.

## తెలుగు వారికి ప్రపంచ వ్యాప్తంగా బిజినెస్ చేసే సత్తా ఉంది కె.ఎల్.ఆర్



**అక్షర విజేత మహేశ్వరం :** లక్ష్యం పెట్టుకుని పని చేయాలి - గొప్ప ఫలితాలు వస్తాయి: లీడ్ ఇండియా అధినేత కెఎల్ఆర్, నేను ఏదైనా సాధించగలనన్న గొప్ప లక్ష్యంతో ముందుకెళ్తే తప్పకుండా విజయం వరిస్తుందని లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ లో ఇష్టాగోష్ఠిగా కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇండస్ట్రీస్ బోర్ వెల్స్ ద్వారా వేలాది మందిని ప్రపంచం నలుమూలలకు బిజినెస్ ద్వారా పరిచయం చేసినట్లు తెలిపారు. ఆ విప్లవాత్మకమైన మార్పుతో తెలుగు వారు కోటీశ్వరులుగా మారారని చెప్పారు. చదువుతో పాటు సంస్కారం, స్కిల్ డెవలప్మెంట్ ఉంటే విద్యార్థులు, యువత ఉద్యోగాలను వెతుక్కోకుండా... ఇచ్చే సృష్టికర్తలుగా మారుతారని కిచ్చెన్న సూచించారు.ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఏర్పాటు చేసిన లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు కేఎల్ఆర్, తెలిపారు. ఫ్యూచర్ సిటిలో ఏర్పాటు చేసే స్కిల్ యూనివర్సిటీ మన నియోజకవర్గంలో ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి,కి మరోసారి ధన్యవాదాలు తెలిపారు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.

## కామల్ల సైదులు కుటుంబానికి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలో వెలిదండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కామళ్ళ సైదులు కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల సహకారంతో 30000 వేయిల రూపాయల ఆర్థిక సహాయం వారి భార్యకు అందించడం జరిగింది ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని వేళలా అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండెం వీరస్వామి గ్రామ ప్రధాన కార్యదర్శి దేవరం బాలకృష్ణ గ్రామ ఉపాధ్యక్షులు చనగాని రామ్మోహన్ బిఆర్ఎస్ నాయకులు గడ్డం అనిల్ కుమార్ గుంటి వెంకటేశ్వర్లు కందుల జానయ్య మండవ నాగేష్ గండు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.లి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ను కలిసిన జవహర్ నగర్ బిజెపి నాయకులు





**అక్షర విజేత కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహరనగర్ మున్సిపాలిటీ పరిధిలో ని బీజేపీ నాయకులు ఈరోజు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అన్నని మరియు తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన జనరల్ సెక్రెటరీ వేముల అశోక్ అన్న ని రామచంద్రన్న అన్న ఇంట్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా సెక్రెటరీ ముత్యం సుజాత. జె యం సి వైస్ ప్రెసిడెంట్ ఎల్ల గౌని మహేష్ గౌడ్. వెళ్ళింది జె ఎం సీ మాజీ వైస్ ప్రెసిడెంట్ కోస్గిగి శివ కేశవ్ పాల్గొన్నారు.

## రోజుకు అసలు ఎన్ని కోడిగుడ్లను తింటే మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదలుకొని రాత్రి తినే డిన్నర్ వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నారు. అలాగే వేళ తప్పించి భోజనం చేస్తున్నారు. రాత్రి పూట కూడా ఆలస్యంగా ఆహారం తీసుకుంటున్నారు. ఇదంతా అస్తవ్యస్తమైన జీవనశైలి కిందకు వస్తుంది. దీంతో ఆరోగ్య సమస్యలను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. అందుకనే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలని పోషకాహార నిపుణులతోపాటు ఆరోగ్య నిపుణులు కూడా మనకు సూచిస్తుంటారు. ఇక ఆరోగ్యవంతమైన ఆహారాల విషయానికి వస్తే కోడిగుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.


### ప్రోటీన్లు అధికం..

రోజుకు కనీసం ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఒక కోడిగుడ్డును తింటే మనకు సుమారుగా 6 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని, పోషణను అందిస్తాయి. దీంతో మనం చురుగ్గా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో కోడిగుడ్డును తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. అలాగే కోడిగుడ్లలో కోలిన్ అనే పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుంది. ఇది కణాల పనితీరుకు సహకరిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. కోలిన్ వల్ల శరీరంలో అసిటైల్ కోలిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకు, కండరాల పనితీరుకు ఎంతగానో సహాయ పడుతుంది. కనుక కోడిగుడ్లను తింటే మెదడును యాక్టివ్ గా ఉంచుకోవచ్చు.

### కంటి చూపు మెరుగు పడుతుంది..

కోడిగుడ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు గుడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కంటి చూపు తగ్గడం అనే సమస్య వస్తుంది. దీన్ని కూడా రాకుండా నివారించవచ్చు.

## తన చిత్రాల రూపంలో.. శాంతినికేతన్‌ను హైదరాబాద్‌కు తెచ్చిన కొండపల్లి శేషగిరిరావు





నేడు కొండపల్లి శేషగిరిరావు శత జయంతి

విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ 1933లో హైదరాబాద్ వచ్చారు. తాను 1901లో స్థాపించిన శాంతినికేతన్ (విశ్వభారతి) ఒడిదుడుకులలో ఉన్నది. నిర్వహణకు అవసరమైన నిధులు ఇప్పిస్తానని నిజాం కార్యనిర్వాహక మండలి సభ్యుడు నవాజ్ మెహదీ నవాబ్ జంగ్ హామీ ఇస్తూ ఆహ్వానించినందుకు హైదరాబాద్ వచ్చారు. నిజాం రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. ఆ సందర్భంగా ఇప్పటి బంజారాహిల్స్ ప్రాంతంలో జంగ్ అతిథి గృహంలో రవీంద్రుడు కొద్ది రోజులున్నారు. ఆ పరిసరాలకు ముగ్ధుడైన రవీంద్రుడుబీ ముందే వచ్చి ఉంటే ఇక్కడే శాంతినికేతన్ స్థాపించేవాడిని అని జంగ్‌తో అన్నారు. రవీంద్రుడు శాంతినికేతన్‌ను హైదరాబాద్‌లో స్థాపించలేకపోయారు కానీ, శాంతినికేతన్‌ను కొండపల్లి శేషగిరిరావు హైదరాబాద్‌కు తెచ్చారు తన చిత్రాల రూపంలో! కొండపల్లి హృదయమూ, వారు భావితరాల కోసం పదిలపరిచిన చిత్రాలు శాంతి నికేతనాలే!


'సరస రేఖా చిత్ర
సాహిత్యమును గూర్చిన
నీదు కుంచియకు
అభివాదమయ్యా,
అప్సరసల భువిని
అవతరింపగజేయు మాంత్రికా నీకు నమస్సులయ్యా..'

దాశరథి కృష్ణమాచార్య పద్య పాదాలతో కొండపల్లికి సుమాంజలి%ా

పాత వరంగల్ జిల్లా, మానుకోట (మహబూబాద్) దగ్గరలోని పెనుగొండలో 1924, జనవరి 27న కొండపల్లి జన్మించారు. బొమ్మలు వేయ డం పుట్టుకతో వచ్చిన అభిరుచి. రామప్ప శిల్పాలు, పాకాల పరిసరాలు స్కెచెస్‌గా వేసేవారు. పెన్సిల్-పేపర్‌తో హైదరాబాద్ వచ్చారు. ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో పెయింటింగ్స్ నేర్చారు. రవీంద్రుడి మిత్రుడు మెహదీ నవాజ్‌జంగ్ కొండపల్లి చిత్రాలకు ముగ్ధుడై శాంతినికేతన్‌లో చేరేందుకు తోడ్పడ్డారు. ప్రపంచ నగరాల్లో నవ వధువుగా ప్రఖ్యాతిచెందిన హైదరాబాద్ కొండపల్లి శాంతినికేతన్ వెళ్లేప్పుడు ప్రశాంతంగా ఉన్నది. రైల్లో తిరిగి వచ్చే సందర్భంలో శ్రీవైష్ణవుడైన కొండపల్లికి రజాకార్ల దుష్కృత్యాలు 1948లో అనుభవంలోకి వచ్చా యి. ఒక సహ ప్రయాణికుడు 'ఎవరనుకున్నావు? నవాజ్‌జంగ్ స్నేహితుడు' అనడంతో ఆపద తప్పింది. స్వతహాగా గాంధేయవాది అయిన కొండపల్లిపై రావి నారాయణరెడ్డి, వట్టికోట, దాశరథి, కాళోజీ తదితరుల ప్రభావం పడింది. కొండపల్లి జల-తైల వర్ణాల్లో సామ్యవాద ఛాయలూ కనిపిస్తాయి. తాను చదివిన ఫైన్ ఆర్ట్స్ కళాశాలలోనే అధ్యాపకులుగా పనిచేశారు. ఎందరో చిత్రకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్ఫూర్తినిచ్చిన కొండపల్లి తన చిత్రాల ద్వారా గాడ్స్ పెయింటర్ అనే ప్రశస్తి పొందారు. ఆంధ్ర దేశంలో చిత్రకళ-తెలంగాణలో చిత్రకళ, కళ-కల్పనా వైచిత్రి వంటి రచనలు చేశారు. జానపద చిత్రకళను పరిచయం చేస్తూ పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. తెలుపు-నలుపు చిత్రాలు, మ్యూరల్స్ ఎన్నింటినో చిత్రించారు. అసంఖ్యాక అవార్డులు పొందారు. ఎమరిటస్ మేడం ఫుకు అకినో, బిశ్వనాథ్ ముఖర్జీ, ఎ.ఎస్.రామన్, పీటర్ స్వీజ్, ఎన్.ఎస్.బింద్రే, అనితారాయ్ చౌదరి, వై.వి.శుక్ల, ఎ.పెరుమాళ్ వంటి ఎందరో ప్రముఖులు వీరిని అభిమానించేవారు. హైస్కూల్ విద్యార్థి దశలో నేను కొన్న తొలి పత్రిక ఆంధ్రపత్రిక వీక్లీ. లైబ్రరీలో (1969-70) ఆ పత్రికను చూశాను. ముఖచిత్రం పోతన. ఆ సుకవి అక్షరాలు చిత్రరూపం ధరిస్తే అవి కొండపల్లి శేషగిరిరావు బొమ్మలే! కొండపల్లితో తొలి పరిచయం 1994లో. అదీ చిత్రంగా జరిగింది. ఉదయం పొలిటికల్ బ్యూరో రిపోర్టర్‌గా 1992లో హైదరాబాద్ వచ్చాను. రాంనగర్ వాసినయ్యాను. మనింటి దగ్గరలోనే ఉంటారని మిత్రులు లక్ష్మణరావు జి.కృష్ణకు నన్ను పరిచయం చేస్తున్నారు. మాటల్లో మాటగా గుఱ్ఱం మల్లయ్య (1904-1984)కు బంధువు అని అన్నారు. అది రాశాడు, ఇది రాశాడు అని సోది చెబుతావేం? ఫలానా వారితో బంధుత్వం ఉన్నవాడు అనే ముక్క చెప్పకుండా! అన్నారు జి.కృష్ణ. వారిపై నేనొక వ్యాసం రాస్తాను, రేపు ఉదయం మీ ఇంటికి వస్తానన్నారు జి.కృష్ణ. మరుసటి ఉదయం నిద్ర లేవకముందే తలుపు తట్టారు. చేతిలో నోట్‌బుక్, పెన్ను! గుఱ్ఱం మల్లయ్య వాటర్ కలర్ పెయింటింగ్స్ వరదకు తడిచి శిథిలావస్థలో ఉన్నాయని చెప్పినపుడు కలవరం చెందారు. ప్రదర్శిద్దాం, నా వంతు చేయి వేస్తానన్నారు, సిగ్గనిపించింది. రెండేండ్ల తర్వాత పీఎఫ్ అడ్వాన్స్ లోన్ తీసుకొని పెయింటింగ్స్ ఫ్రేమ్ చేయించి కృష్ణకు చూపించాను. ఎవరిని పిలుద్దామని అడిగాను. ఇంకెవరు కొండపల్లి శేషగిరిరావునే అన్నారు. ఆ సందర్భంగా కొండపల్లి నివాసంలో శాంతినికేతన్ చూశాను. "స్వతహాగా గాంధేయవాది అయిన కొండపల్లిపై రావి నారాయణరెడ్డి, వట్టికోట, దాశరథి, కాళోజీ తదితరుల ప్రభావం పడింది. కొండపల్లి జల-తైల వర్ణాల్లో సామ్యవాద ఛాయలూ కనిపిస్తాయి. తాను చదివిన ఫైన్ ఆర్ట్స్ కళాశాలలోనే అధ్యాపకులుగా పనిచేశారు. ఎందరో చిత్రకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్ఫూర్తినిచ్చిన కొండపల్లి తన చిత్రాల ద్వారా గాడ్స్ పెయింటర్ అనే ప్రశస్తి పొందారు." బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 1994 ఆగస్టు 9న గుఱ్ఱం మల్లయ్య పెయింటింగ్స్ మూడు రోజుల ఎగ్జిబిషన్ ప్రారంభించారు కొండపల్లి. ఆ సమావేశంలో జి.కృష్ణ, రాంభట్ల కృష్ణమూర్తి, దరువూరి వీరయ్యలు కూడా ప్రసంగించారు. శాంతినికేతన్‌లో తనకు సీనియర్ అయిన గుఱ్ఱం మల్లయ్య, వారికి సీనియర్ అయిన మైసూర్ సంస్థానం చిత్రకారుడు వెంకటప్పయ్యల శైలి గురించి చెప్పారు. వారికి, తనకు విద్యార్థులుగా రెండు దశాబ్దాల తేడా ఉన్నదని, మా అందరికీ అవనీంద్ర నాథ్ టాగోర్-నందలాల్ బోస్‌లు అధ్యాపకులు కావడం సారూప్యత అని తెలిపారు. తొలితరం ఆధునిక తెలుగు చిత్రకారులకు స్వాతంత్ర్యానికి పూర్వం లభించిన గౌరవం ఆ తర్వాత కనుమరుగైందన్నారు. చలసాని ప్రసాదరావు, ఏలె లక్ష్మణ్, శ్రీధర్, వంటి చిత్రకారులు, శివాజీ, కిషోర్ తదితర జర్నలిస్టులు, జేఎన్‌టీయూ విద్యార్థులు పాల్గొన్న ఆ సభలో కొండపల్లి తన ముందుతరాల విశిష్టతను పరిచయం చేశారు. రుషులకు సెల్ఫ్ అప్రైజల్ ఉండదు కదా. ఇది కొండపల్లి శేషగిరిరావు శత జయంతి సందర్భం. చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు పెయింటింగ్స్ ప్రదర్శిస్తున్నారు. వారు మన కోసం పదిలపరచిన వ్యాసుడు-గణపతి, రాఘవుడు-గుహుడు, వరూధిని-ప్రవరాఖ్య, మురారి, శకుంతల, గోదాదేవి, అభినవ గుప్తుడు, రామప్ప శిల్పాల వంటి అసంఖ్యాక చిత్రాల్లో ఎంపిక చేసిన చిత్రాలు కొలువై ఉన్నాయి. కలువల కొలనులో కలువ కనుల సుందరి, పల్లెల రమణీయత, ప్రకృతి దృశ్యాలు, ముఖ్యంగా తెలంగాణ వైవిధ్య జీవితం ఆహ్లాదపరుస్తాయి.

## దాగని సత్యం

'దేవుని ఎదుట ప్రమాణం చేసి అంతా నిజమే చెప్తాను. అబద్ధం చెప్పను' అని అందరూ సత్యమే చెబుతారనుకుంటే అంతకంటే వెర్రితనం ఉండదు. కానీ, వెనుకబడిన గ్రామాల్లో ప్రమాణం చేస్తే సత్యమే పలుకుతారన్న నమ్మకం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఇందులో ఎలాంటి శాస్త్రీయత ఉండదు. కాబట్టే కొంతమంది పెద్దలు తమ స్వార్థం కోసం ఇప్పటికీ ఆ ప్రజల నమ్మకాన్ని అనుకూలంగా మలుచుకుంటున్నారు. 'ముల్లును ముల్లుతోనే తీయాలి' అన్న 'శాస్త్రంగా' పెద్దల దుష్టబుద్ధిని నాటకీయంగా బయట పెట్టింది ఈ 'అ-సత్యం' నాటిక. తెరతీయగానే ఊళ్లో సత్తెమ్మ తల్లి ఎదుట, ఊరి పెద్దలు, ప్రజల ఎదుట.. 'బుచ్చమ్మ గారి చిన్నబ్బాయి దగ్గర, తొలకరి జల్లుల్లో లక్ష రూపాయల రొక్కం చేబదులు తీసుకున్న మాట నిజం. తర్వాత రెండు నెలలకే నేను ఆ సొమ్ము చిన్నబ్బాయికి తిరిగి ఇచ్చేసాను. ఇది సత్తెం. ఇది సత్తెం. ఇది సత్తెం' అని వెంకట్రావు అనే సామాన్య రైతు ప్రమాణం చేసి దీపం ఆర్పుతాడు. వెనువెంటనే పక్షవాతంతో మెలితిరిగిపోతూ కూలబడిపోతాడు. వెంకట్రావు అబద్ధం చెప్పాడు కనుకనే ఇలా అయిపోయాడని ఊరి జనమంతా అనుకుంటారు. కానీ, శివయ్య అనే పెద్ద మనిషికి వెంకట్రావు నిజాయతీ తెలుసు. కాబట్టి చిన్నబ్బాయే మోసం చేసి ఉంటాడని భావించాడు. చిన్నబ్బాయి అన్న పెద్దబ్బాయి భార్య గర్భవతి అవుతుంది. పెద్దబ్బాయి కాస్త అమాయకుడు. అతని భార్య మూగ. దీన్ని ఆసరాగా చేసుకొని యావదాస్తినీ చిన్నబ్బాయే అనుభవిస్తుంటాడు. ఇప్పుడు అన్నకు కొడుకు పుడితే, తన పెత్తనానికే ఆటంకం ఏర్పడుతుందని, ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందన్న బాధ పట్టుకుంటుంది. అమాయకురాలైన వదినపై లేనిపోని అభాండాలు వేస్తాడు చిన్నబ్బాయి. 'ఇంత పెద్ద వయసులో గర్భం దాల్చడమేంటి?' అని నానా పుకార్లు పుట్టిస్తాడు. ఈ దుష్ట పన్నాగంలో చిన్నబ్బాయికి ఊరి సర్పంచ్ మొదటి నుంచి సహకరిస్తుంటాడు. చిన్నబ్బాయి పుకార్లతోనే ఆపకుండా, ఓ అర్ధరాత్రి వేళ అన్నలేని సమయంలో ముసుగు వేసుకుని వచ్చి వదినపై పెట్రోలు పోసి నిర్దాక్షిణ్యంగా సజీవ దహనం చేస్తాడు. ఆమె హాహాకారాలు చేస్తూ మరణిస్తుంది. ఆ సమయంలో చిన్నబ్బాయి మొలలోని తాళాల గుత్తి అక్కడ పడిపోతుంది. ఆ కంగారులో ఆయన ఈ విషయాన్ని గుర్తించకుండానే పారిపోతాడు. అభాండాలు తట్టుకోలేక వదిన ఆత్మహత్యకు పాల్పడిందని చిన్నబ్బాయి ప్రచారం చేస్తాడు. భార్య మరణాన్ని తట్టుకోలేక ఊరు విడిచిపోవాలని నిర్ణయించుకుంటాడు పెద్దబ్బాయి. ఓ రోజు అర్ధరాత్రి శివయ్య ఇంటికి వచ్చి తన బాధనంతా చెప్పుకొని బావురుమంటాడు. 'ఆస్తి చాలా పాపిష్టిది మావా! అయిన వాళ్లను కూడా పొట్టన పెట్టుకుంటుంది. ఇవి నా పొలం కాగితాలు. నీ వద్దే ఉంచు. ఇవి మా ఇంటి బోషాణం పెట్టె తాళాలు. తీసుకో, మనం కలుసుకున్నట్టు ఎవరికీ తెలియకూడదు. రహస్యంగానే ఉండాలి. మళ్లీ తిరిగి వచ్చినప్పుడే ఇవి తీసుకుంటాను. అప్పటివరకు నా ఆస్తి నీదే' అంటూ భార్యను తలుచుకుంటూ ఏడుస్తూ ఎటో వెళ్లిపోతాడు పెద్దబ్బాయి. శివయ్యకు విషయం అంతా బోధపడింది. ఇక తను కథను నడిపిస్తాడు. పెద్దబ్బాయి పొలం కాగితాలు తన వద్ద తాకట్టుపెట్టి పాతిక లక్షలు అప్పు తీసుకున్నాడని, ఆ డబ్బు తిరిగి ఇస్తే పొలం కాగితాలు ఇస్తానని చిన్నబ్బాయికి కబురు చేస్తాడు శివయ్య. చిన్నబ్బాయి కాగితాలు చూసి నిర్ఘాంతపోతాడు. తన అన్న అప్పు తీసుకున్నట్టు శివయ్య ఊరి జనం సమక్షంలో సత్తెమ్మ తల్లి వద్ద ప్రమాణం చేయాలని చిన్నబ్బాయి అడుగుతాడు. శివయ్య సరేనంటాడు. అన్నట్టే ప్రమాణం చేసి డబ్బు తీసుకుంటాడు. అప్పుడు తాళాల గుత్తి కూడా చిన్నబ్బాయికి ఇస్తాడు. తన దుర్మార్గ రహస్యం బయటపడటంతో చిన్నబ్బాయికి ఆందోళనతో పక్షవాతం వచ్చి కాలు చేయి పడిపోతుంది. ఆయన ఇచ్చిన పాతిక లక్షల సొమ్మును తను వాడుకోకుండా ఇంటి పక్కనే ఉండే ఓ కూలీకి ఇస్తాడు. ఆ కూలీ పసిబిడ్డ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం ఉచితంగా ఇస్తాడు. 'పెద్దబ్బాయి మూగ భార్య కడుపులో కాలిపోయిన పసిగుడ్డు, ఈ పసివాడి నవ్వులో జీవం పోసుకోవాలి' అంటుండగానే తెరపడుతుంది. 'సాటి ప్రాణులకు ఏది మంచిదో అదే సత్యం' అన్న సందేశంతో నాటిక ముగుస్తుంది. అజో %-% విభో %-% కందాళం వారు, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్తంగా ఇటీవల విజయవాడలో నిర్వహించిన 2025 కథా నాటికల పోటీలో ఈ నాటిక ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. నాటిక ఆద్యంతం ఉద్విగ్నభరితంగా సాగడానికి సంగీతం ప్రాణంగా నిలిచింది. ఉత్తమ ప్రదర్శనతోపాటు ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ సంగీతం బహుమతులను కూడా ఈ నాటిక గెలుచుకున్నది.



## స్పెషల్ టెస్టులు అవసరమా?



మా పాపకు తొమ్మిది నెలలు. వారం క్రితం బాగా జ్వరం వచ్చింది. డాక్టర్ దగ్గరికి తీసుకుపోతే మందులు రాశారు. తగ్గలేదు. జ్వరం తప్ప జలుబు, దగ్గు వంటి వేరే ఇబ్బందులేవీ లేవు. మూత్రపరీక్ష చేయిస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ ఉందని రిపోర్ట్ వచ్చింది. డాక్టర్ యాంటిబయాటిక్ మందులు ఇచ్చారు. అవి వాడిన తర్వాత జ్వరం పూర్తిగా తగ్గింది. పాప హుషారుగానే ఉంది. డాక్టర్‌కి చూపించినప్పుడు యూరిన్ ఇన్ఫెక్షన్ ఉంది కాబట్టి అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించమన్నారు. అది కూడా చేయించాం. ఆ తర్వాత మూత్రం వెనక్కి పోతుందనే సందేహం ఉంది.. కాబట్టి మరో స్కాన్ చేయాలంటున్నారు. నిజంగా అది అవసరమా? మీరు చెప్పిన వివరాల ప్రకారం మీ బిడ్డకు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (యూటీఐ) ఉంది. చిన్నపిల్లల్లో ఇలాంటి సమస్య ఉంటే ఇన్ఫెక్షన్ ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి అల్ట్రా సౌండ్ స్కాన్ చేస్తారు. ఈ స్కాన్ ద్వారా ఇన్ఫెక్షన్ కిడ్నీల్లో ఉందా? మూత్రనాళాల్లో ఉందా? కేవలం మూత్రాశయంలో ఉందా? అనేది తెలుస్తుంది. కొంతమందిలో అరుదుగా పుట్టుకతోనే మూత్ర విసర్జక వ్యవస్థ నిర్మాణంలో లోపాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏవైనా ఉంటే అల్ట్రా సౌండ్ పరీక్షలో తెలుస్తాయి. ఈ పరీక్ష చేశారు. కాబట్టి మీ బిడ్డకు ఇన్ఫెక్షన్ ఎక్కడ ఉందో డాక్టర్‌కు తెలిసే ఉంటుంది. కానీ, ఆ ఇన్ఫెక్షన్‌కు కచ్చితమైన కారణం కూడా తెలియాలి. సాధారణంగా కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేసి నీరు, వ్యర్థాలను వడపోస్తాయి. కిడ్నీల్లో మూత్రం నాళాల ద్వారా కిందికి వచ్చి మూత్రాశయానికి చేరుతుంది. ఆ మూత్రాశయం నుంచి జననాంగంలోని మూత్రనాళం ద్వారా బయటికి పోతుంది. కొంతమంది పిల్లల్లో పుట్టుకతోనే మూత్ర విసర్జన సమస్య ఉంటుంది. మూత్రాశయం నుంచి వ్యతిరేక దిశలో మూత్రం ప్రయాణిస్తుంది. వెసికో యూరెటెరిక్ రిఫ్లక్స్ అంటాం. ఈ సమస్య ఉన్నట్టయితే బిడ్డకు యూరిన్ ఇన్ఫెక్షన్ తగ్గినా తర్వాత రాకుండా ఉండేందుకు కూడా కొద్ది మోతాదులో యాంటిబయాటిక్ మందులు వాడాల్సి ఉంటుంది. దాదాపు రెండు సంవత్సరాల వయసు వరకు వాడాలి. రెండేళ్ల వయసు దాటిన తర్వాత సమస్య ఉన్నదీ, లేనిదీ మెచ్యురేటింగ్ సిస్టో యురెథ్రోగ్రామ్ (ఎంసీయూజీ) పరీక్ష ద్వారా తెలుసుకుంటారు. మూత్రం వచ్చే మార్గంలో ట్యూబ్ పెట్టి, రంగు నీటిని అందులోకి పంపుతారు. ఆ నీరు మూత్రనాళంలో దిగువకు కాకుండా పైకి ప్రయాణిస్తే ఎంసీయూజీ పరీక్షలో గుర్తించవచ్చు. మీ పాపకు బహుశా ఎంసీయూజీ పరీక్ష చేయాలని వైద్యులు సూచించి ఉండవచ్చు. ముందు బిడ్డకు వెసికో యురెటెరిక్ రిఫ్లక్స్ సమస్య ఉందా? లేదా? తెలుసుకోవాలి. ఉంటే యాంటిబయాటిక్ మందులు వాడి సమస్యను తగ్గించుకోవచ్చు. యూరిన్ ఇన్ఫెక్షన్ రాకుండా బిడ్డకు నీళ్లు బాగా తాగించాలి. న్యాపీ వాడుతున్నట్లయితే సమయానికి మార్చాలి. న్యాపీ తీసిన తర్వాత వెనక భాగం తర్వాత ముందు భాగం శుభ్రం చేయకుండా, ముందు భాగం నుంచి వెనక్కి శుభ్రం చేయాలి.

# స్టాక్ మార్కెట్లు క్రాష్

## 1,235 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల పెట్టుబడులను ఉప సంహరించుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ ట్రేడ్ పాలసీని దృష్టిలో పెట్టుకొని పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. పలు దేశాలపై సుంకాలను అమలు చేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో ప్రపంచ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతిన్నది. ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై సైతం పడింది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సూచీలు 77,261.72 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. ఇక దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. ఇంట్రాడేలో 77,337.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెనెక్స్.. అత్యల్పంగా 75,641.87 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. ఇక చివరకు 1,235.08 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 299.45 పాయింట్లు పతనమై.. 23,045.30 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,019 షేర్లు లాభపడ్డాయి. మరో 2,552 షేర్లు పతనం కాగా.. 79 షేర్లు మారలేదు. నిఫ్టీలో ట్రెంట్, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌బీఐ అత్యధికంగా నష్టపోయాయి. అపోలో హాస్పిటల్స్, బీపీసీఎల్, టాటా కన్స్యూమర్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి రెండుశాతం పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ సూచీలు ఒక్కొక్కటి 4 శాతం వరకు తగ్గాయి. బ్యాంక్, పవర్, టెలికాం, క్యాపిటల్ గూడ్స్ ఒక్కొక్కటి 2 శాతం దిగజారాయి.

# కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్ పార్క్

**40 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న సంస్థ**




ప్రముఖ టెక్నాలజీ సేవల సంస్థ కంట్రోల్‌ఎస్..హైదరాబాద్‌లో 40 ఎకరాల స్థలంలో నూతన డాటాసెంటర్ పార్క్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. నగరానికి సమీపంలోని చంద్రవెల్లి ఇండస్ట్రీయల్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈ డాటా సెంటర్ పార్క్ సామర్థ్యం 600 మెగావాట్లు. ప్రస్తుతం సంస్థ 52 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 600 మెగావాట్లకు పైకి చేరుకోనున్నది. ఈ సందర్భంగా కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న రాష్ర్టాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని, వ్యాపార విస్తరణలో భాగంగా ఇక్కడ డాటాసెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లో మూడు డాటాసెంటర్లతోపాటు ముంబై, చెన్నై, బెంగళూరు, నోయిడా, కోల్‌కతాలో కూడా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లో 1,300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డాటా సెంటర్లు ఉండగా, 2026 నాటికి ఇది 1,800 మెగావాట్లకు చేరుకోనున్నదని సర్వేలు అంచనావేస్తున్నాయి. భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, ప్రాంతీయంగా డాటా సేవలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది.

# టీవీఎస్ ఎలక్ట్రిక్ ఆటో




ఎలక్ట్రిక్ వాహన పరిధిని మరింత విస్తరించడంలో భాగంగా టీవీఎస్ మోటర్..మరో ఎలక్ట్రిక్ ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. కింగ్ ఈవీ మ్యాక్స్ పేరుతో విడుదల చేసిన ఈ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనం ధర రూ.2.95 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. సింగిల్‌చార్జింగ్‌తో 179 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ డైరెక్టర్, సీఈవో కేఎన్ రాధాకృష్ణన్ తెలిపారు. వ్యూహాత్మక ఈవీ వ్యాపారంలో భాగంగా ఈ నయా వాహనాన్ని విడుదల చేసినట్లు, ప్రస్తుతానికి ప్యాసింజర్ వాహనాన్ని విడుదల చేసినట్లు, భవిష్యత్తులో కార్గొ వెర్షన్ కూడా అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంస్థ రూ.125 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా నెలకు 16 వేల యూనిట్ల ఆటోలు అమ్ముడవుతుండగా, భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదన్నారు.

### అందరి చూపు ట్రంప్‌పైనే

# ఫ్లాట్‌గా బంగారం స్వల్పంగా తగ్గిన వెండి



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారంపై ఇన్వెస్టర్లందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఫలితంగా దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000 వద్ద ఫ్లాట్‌గా ఉంది. శుక్రవారం బులియన్ మార్కెట్‌లో రూ.700 వృద్ధితో రూ.82,000లకు చేరుకుంది. 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,600 వద్ద ఫ్లాట్‌గా కొనసాగింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. దాంతోపాటు 99.5శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.82 వేలు పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.500 పతనమై రూ.93,000 వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.93,500వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం బంగారం ధర రూ.62 తగ్గి రూ.78,961లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి మార్చి కాంట్రాక్స్ ధర రూ.202 పతనమై రూ.91,400 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 0.09 శాతం తగ్గి 2,746.30 డాలర్లు పలికింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం చేయనున్న నేపథ్యంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో బంగారం ధర 2750 డాలర్ల దిగువన ట్రేడయిందని కోటక్ సెక్యూరిటీస్ పేర్కొంది. మరోవైపు, సిల్వర్ కామెక్స్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.13శాతం పతనంతో 31.10 డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో జనవరి నెలలో బంగారం ధర మూడు శాతానికి పైగా, వెండి ఏడు శాతానికి పైగా పెరిగింది. డాలర్ ఇండెక్స్ బలహీన పడినా, యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించినా బంగారం ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# బిలియనీర్ల జాతర.. వారానికి నలుగురు కొత్త కోటీశ్వరులు

**ప్రపంచవ్యాప్తంగా వారానికి నలుగురు అవతరణ**

**గత ఏడాది వెల్లువలా కొత్త కోటీశ్వరులు**

**రూ.170 లక్షల కోట్లు పెరిగిన సంపన్నుల సంపద**

**ఆక్స్‌ఫామ్ నివేదికలో వెల్లడి**



ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల సంపద వేగంగా పెరుగుతూపోతున్నది. కొత్త బిలియనీర్లూ అంతే స్పీడుగా పుట్టుకొస్తున్నారు. గత ఏడాది సగటున వారానికి నలుగురు బిలియనీర్లు అవతరించారని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక తెలియజేసింది మరి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా 'టేకర్స్ నాట్ మేకర్స్' పేరిట ఆక్స్‌ఫామ్ సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. ఏటా ఈ సదస్సు తొలిరోజు అంతర్జాతీయ అసమానతలపై ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈసారి రిపోర్టు పేరుకు తగ్గట్టుగానే.. ప్రపంచంలోని ధనికులకు, మిగతా జనాభాకు మధ్యనున్న సంపద అంతరాన్ని గట్టిగానే ఆవిష్కరించడం విశేషం.

### మూడు రెట్లు వేగంగా..

2023తో పోల్చితే 2024లో ప్రపంచంలోని శ్రీమంతుల సంపద మూడు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. ప్రపంచ బిలియనీర్ల సంపద ఏకంగా ఈ ఒక్క ఏడాదే 2 లక్షల కోట్ల డాలర్లు (రూ.170 లక్షల కోట్లు) పెరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10 మంది అత్యంత ధనవంతులు కలిసి నిరుడు రోజూ సగటున 100 మిలియన్ డాలర్లు సంపాదించారని ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది. అంతేగాక వీరి సంపదలో 99 శాతం కోల్పోయినా ఇంకా వారు బిలియనీర్లుగానే ఉండొచ్చని చెప్తూ ప్రస్తుతం వారెంత ధనవంతులో చెప్పే ప్రయత్నం చేసింది. నిజానికి 2023లో రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ధనంతో బతుకు వెళ్లదీసినవారు 360 కోట్ల మంది అని ప్రపంచ బ్యాంక్ గణాంకాలు చెప్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఇది దాదాపు సగానికి సమానం కావడం గమనార్హం. అయితే 1990 నుంచి ఆర్థిక సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పులు పెద్ద ఎత్తున ఉంటున్నా.. పేదరికంలో జీవిస్తున్నవారి సంఖ్య మాత్రం బాగానే తగ్గిందని చెప్పవచ్చంటూ ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది.

### లండన్‌పై పర్చినా మిగిలే ఉంటది

1765 నుంచి 1900 మధ్య సాగిన వలసవాదంలో భారత్ నుంచి బ్రిటన్‌కు చేరిన సంపద విలువ ఇప్పుడు 64.82 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని తాజా నివేదికలో ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. ఇక ఇందులో సగానికిపైగా అక్కడున్న శ్రీమంతుల్లో 10 శాతం మంది వద్దే ఉన్నదని, దాని విలువ 33.8 ట్రిలియన్ డాలర్లుగా పేర్కొన్నది. బ్రిటీష్ 50 పౌండ్ నోట్లతో లండన్ నగరం మొత్తాన్ని నాలుగుసార్లు పరిచినా ఇంకా ఆ విలువను అందుకోలేమని ఈ సందర్భంగా ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, వ్యాపారం పేరుతో భారత్‌కు వలస వచ్చిన ఆంగ్లేయులు.. ఇక్కడి అపారమైన సంపదను వారి దేశానికి కొల్లగొట్టుకుపోయారని చరిత్ర చెప్తున్న నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

### ఆక్స్‌ఫామ్ నివేదిక ముఖ్యాంశాలు

**ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద విలువ 400 బిలియన్ డాలర్లను దాటేసింది. త్వరలో ట్రిలియనీర్ హోదాను కూడా మస్క్ అందుకుంటారని అంచనా.**

**ప్రస్తుత పరిస్థితులనుబట్టి 2034కల్లా ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు ట్రిలియనీర్లు అవతరించవచ్చు. ఏడాది క్రితం ఈ అంచనా ఒక్క ట్రిలియనీర్‌గానే ఉండటం గమనార్హం.**

**2020 నుంచి 2023 మధ్య బిలియనీర్ల సంపద రెట్టింపైంది. కరోనా ప్రభావం సంపద సృష్టిపై పెద్దగా లేదన్న అభిప్రాయాలు. అయితే ఇదే సమయంలో పేదరికంలోకి దాదాపు 500 కోట్ల జనాభా.**

**ధనిక, పేద మధ్య తారతమ్యం దక్షిణాది దేశాల్లోనే ఎక్కువ. ఆఫ్రికా, ఆసియా, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాల్లో ఆదాయంలో 20 శాతం 1 శాతం సంపన్నుల చేతుల్లోకే వెళ్తున్నది. ఐరోపా దేశాలతో పోల్చితే ఇది రెట్టింపు.**

**ప్రపంచ శ్రామిక శక్తిలో 90 శాతం కలిగిన అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ప్రపంచ ఆదాయంలో కేవలం 21 శాతాన్నే అక్కడి శ్రామికులు అందుకుంటున్నారు.**

**ప్రపంచ జనాభాలో 20 శాతంగానే ఉన్న ఉత్తరాది దేశాలు ప్రపంచ సంపదలో 70 శాతాన్ని ఒడిసి పట్టుకుంటున్నాయి.**

**ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థల్లో నిర్మాణాత్మక సంస్కరణలు అమలైతేనే ఆదాయ అసమానతల్ని రూపుమాపవచ్చు.**

# లగ్జరీ ప్రీమియం జీవనానికి హైదరాబాదీల మొగ్గు ఏడు శాతం పెరిగిన ఇండ్ల విక్రయాలు




తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలో సొంతిండ్లకు గిరాకీ పెరుగుతోంది. అందుకే 2023తో పోలిస్తే గతేడాది ఇండ్ల విక్రయాలు ఏడు శాతం వృద్ధి చెందాయని ప్రముఖ రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ నైట్ ఫ్రాంక్ అంచనా వేసింది. 2023లో 71,912 ఇండ్ల అమ్మకాలు జరిగితే, 2024లో ఏడు శాతం పెరిగి 76,613 యూనిట్ల విక్రయాలు జరిగాయి. మొత్తం ఇండ్ల విక్రయాల విలువ 23శాతం పెరిగింది. 2023లో 38,395 కోట్ల విలువైన ఇండ్ల విక్రయాలు జరిగితే, 2024లో 47,173 కోట్లకు చేరుకున్నాయి. మొత్తం ఇండ్ల విక్రయాల్లో 90 శాతం రెసిడెన్షియల్ సెగ్మెంట్‌దే ఆధిపత్యం. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు హైదరాబాద్ మార్కెట్ పరిధిలోకి వస్తాయి. ప్రైమరీ, సెకండరీ రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఇండ్ల విక్రయ లావాదేవీలు జత కలిసి ఉన్నాయి. గత ఏడాది కాలంలో హైదరాబాద్ మార్కెట్ ప్రగతి దిశగా అడుగులేస్తున్నది. సొంతిండ్లకు డిమాండ్ సుస్థిరంగా కొనసాగుతున్నదని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్ శిశిర్ బైజాల్ చెప్పారు. అంతే కాదు.. ఇండ్ల కొనుగోలు దారుల ప్రాధాన్యాల్లోనూ చెప్పుకోదగిన మార్పు కనిపిస్తోంది. రూ.50 లక్షల్లోపు ధర గల ఇండ్ల విక్రయాలు 60శాతం ఉంటే, 2023లో అది 68 శాతంగా ఉంది. ఇక రూ.50 లక్షల పై చిలుకు ధర గల ఇండ్ల రిజిస్ట్రేషన్లు 2023తో పోలిస్తే 2024లో 40 శాతానికి వృద్ధి చెందాయి. 2022తో పోలిస్తే 2023లో రూ.50 లక్షలపై చిలుకు ఇండ్ల విక్రయాలు 32శాతం పుంజుకున్నాయి. బలమైన ఆర్థిక మూలాలు, ప్రీమియం, లగ్జరీ జీవనానికి హైదరాబాదీలు ప్రాధాన్యం ఇస్తున్నారని శిశిర్ బైజాల్ పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ డెవలపర్లు సైతం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కొత్త వెంచర్లు, ప్రాజెక్టులు ప్రారంభించేందుకు చురుగ్గా స్పందిస్తున్నారన్నారు. 'హైదరాబాద్‌లో ఇండ్ల రిజిస్ట్రేషన్లు వృద్ధి చెందడం రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్లస్ ఉద్యోగ అవకాశాలకు హబ్‌గా నిలుస్తుందని సంకేతం. సానుకూల విధాన వాతావరణంతో రియల్ ఎస్టేట్ రంగంలోకి విదేశీ, దేశీయ పెట్టుబడులు పెరుగుతున్నాయి'అని సుమధుర గ్రూప్ సీఎండీ జీ మధుసూధన్ చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు చురుకైన చర్యలు తీసుకోవడం, శరవేగంగా హైదరాబాద్‌లో టెక్నాలజీ ఎకోసిస్టమ్ విస్తరణ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం కొన్ని నెలలుగా ప్రభుత్వ యంత్రాంగం విధాన నిర్ణయాలు తీసుకోవడంతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు పుంజుకుంటున్నాయన్నారు.

# ఎన్‌పీఎస్‌కు దారేది!

ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి నిధుల బదిలీకి వీలుందా.. నిపుణులు ఏమంటున్నారు?

ప్రవీణ్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. రాబడులను పెంచుకోవడానికి తన ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి ఎన్‌పీఎస్‌కు నిధులను బదిలీ చేసుకోవాలనుకుంటున్నాడు. నిజానికి ఇంకా 10 సంవత్సరాల సర్వీస్ ఉన్నది. కానీ ఇది సాధ్యమేనా? అన్న సందేహాలతో సతమతమైపోతున్నాడు. ఒకవేళ సాధ్యమే అయితే అందుకున్న ప్రక్రియ ఏమిటి? పన్నుల భారం ఏమైనా ఉంటుందా? మరి నిపుణులు ఏమంటున్నారు.




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) ఖాతా నుంచి నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పీఎస్)కు ఉద్యోగులు తమ నిధులను బదిలీ చేసుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. పైగా ఎన్‌పీఎస్ టైర్ 1 ఖాతాకు ఈపీఎఫ్ నిధి ఏకకాల బదిలీ.. ఎన్‌పీఎస్‌కు విరాళంగా పరిగణించలేరు కాబట్టి ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 10(12) కింద పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని కూడా పొందవచ్చు. అయితే ఇందుకు మీకు ఓ క్రియాశీల ఎన్‌పీఎస్ టైర్ 1 ఖాతా అవసరం. దీర్ఘకాల రిటైర్మెంట్ సేవింగ్స్ కోసం రూపొందించబడినదే ఈ ఎన్‌పీఎస్ టైర్ 1 అకౌంట్. ఈ ఖాతాదారులకు చెప్పుకోదగ్గ స్థాయిలో పన్ను ప్రయోజనాలూ ఉంటాయి. దీని వడ్డీకి పన్ను మినహాయింపుంటుంది. సెక్షన్ 10(12ఏ) కింద 60 శాతం పీఎఫ్ నిధికి పన్నులు చెల్లించనక్కర్లేదు. మిగతా 40 శాతాన్ని ఆదాయ పన్నులనుబట్టి యాన్యుటీ ప్లాన్‌లో తిరిగి పెట్టుబడిగా పెట్టుకోవచ్చు. మీరు ఉద్యోగం చేస్తున్న కంపెనీ ద్వారానే ఈ ఖాతాను పొందవచ్చు. అలాకాకపోతే పాయింట్ ఆఫ్ ప్రజెన్స్ (పీవోపీ) లేదా ఈఎన్‌పీఎస్ పోర్టల్ ద్వారా పనిచేసుకోవచ్చు. ఇక ఎన్‌పీఎస్‌కు ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి నిధుల బదిలీకి మీరు ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ ద్వారా రికగ్నైజ్డ్ ఈపీఎఫ్‌కు ఓ బదిలీ విజ్ఞప్తిని సమర్పించాల్సి ఉంటుంది.

గుర్తుంచుకోండి

ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి ఎన్‌పీఎస్‌కు నిధులను మళ్లించే ముందు మీరు మీ ఆర్థిక పరిస్థితుల్ని, లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటే లాభదాయకం. ఈపీఎఫ్‌కు అదనంగా స్టాక్స్, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మీకు పెట్టుబడులున్నైట్టైతే ఈపీఎఫ్ నిధులను అలాగే ఉంచుకోవడం ఉత్తమమని చెప్పవచ్చు. ఎందుకంటే మీ పదవీ విరమణ సమయంలో ఈ నిధులు మీకు మరింత దన్నుగా నిలుస్తాయి. అయితే మీ రిటైర్మెంట్ లక్ష్యానికి తగ్గట్టుగా ఈక్విటీ సాధనాలకు కేటాయింపులను పెంచుకోవచ్చు. అందుకు నిధుల కొరత ఉంటే.. ఎన్‌పీఎస్‌కు మారడాన్ని పరిశీలించవచ్చు. ఇక మీ ఈక్విటీ పెట్టుబడులు కేవలం 20 శాతం దరిదాపుల్లోనే ఉంటే 'ఆటో' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. వయసు పెరుగుతున్నాకొద్ది అవి 10-15 శాతానికి దిగొస్తాయి. ఒకవేళ 'యాక్టీవ్' ఆప్షన్‌ను ఎంచుకొంటే 50 ఏండ్లదాకా 75 శాతం వరకు, 60 ఏండ్లకల్లా 50 శాతానికి తగ్గుతాయి. దినేశ్ వయసు 40 ఏండ్లు. పైండ్లె, ఇద్దరు పిల్లలున్నారు. ఒకరికి 10 ఏండ్లు, మరొకరికి ఏడాది. తన ఈక్విటీ పోర్ట్‌ఫోలియో విలువ రూ.1.6 కోట్లు (మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.50 లక్షలు, స్టాక్స్‌లో రూ.1.1 కోట్లున్నాయి). అంతేగాక ఈపీఎఫ్‌లో మరో రూ.25 లక్షలున్నాయి. ఇక రూ.80 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్, తాను ఉద్యోగం చేస్తున్న కంపెనీ ద్వారా రూ.30 లక్షల కుటుంబ ఆరోగ్య బీమాను కలిగి ఉన్నాడు. కాగా, స్మాల్-క్యాప్ ఈటీఎఫ్‌లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా నెలనెలా రూ.50,000 కడుతున్నాడు. అలాగే నెలవారీ ఖర్చులు రూ.70,000. అయితే 58 ఏండ్లకు రిటైర్ అవ్వాలని చూస్తుండగా.. ఇదే రీతిలో పెట్టుబడులు, ఆదాయం ఉంటే సాధ్యమేనా? అని ఆలోచిస్తున్నాడు. మరి నిపుణులు ఏం చెప్తున్నారు? 6 శాతం ద్రవ్యోల్బణంతో ఇప్పుడున్న మీ నెలవారీ రూ.70,000 ఖర్చు.. మీకు 58 ఏండ్లు వచ్చేసరికి రూ.2 లక్షలకు పెరుగుతుంది. కనుక 58 ఏండ్లు దాటిన తర్వాత ఉండే వ్యయాన్ని అందుకోవాలంటే రూ.9 కోట్ల నిధి అవసరం. ఇక ఇప్పుడున్న ఈపీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్ పెట్టుబడులు ఏటా 12 శాతం రాబడుల్ని పంచినా.. అప్పటికల్లా దాదాపు రూ.17 కోట్ల నిధిని ఏర్పర్చగలవు. పిల్లల చదువు ఖర్చుల్ని పరిగణనలోకి తీసుకున్నా.. ప్రస్తుతానికైతే లక్ష్య సాధనలో సరైన మార్గంలోనే వెళ్తున్నారని చెప్పవచ్చు. అయితే సింగిల్ స్మాల్-క్యాప్ ఈటీఎఫ్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. కాబట్టి వేర్వేరు మార్కెట్ క్యాప్స్‌లో సిప్‌లకు ప్రయత్నించండి. ఇక ఇప్పటికైతే బీమా కవరేజీ భేష్. కానీ ఉద్యోగం వదిలేసిన తర్వాత ఈ ఆరోగ్య బీమా సరిపోతుందా? అన్నది ఆలోచించండి. చివరగా ఏడాదికోసారైనా మీ పోర్ట్‌ఫోలియో, లక్ష్యాలను సమీక్షించుకోవడం మంచిది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com